



శతకాలు

భక్తి,జ్ఞాన,నీతి

నీతి శతకం








సదాశివ సమారంభాం
గురు దక్షిణామూర్తి
గురు వేదవ్యాస మహర్షి
గురు శుక మహర్షి
గురు నారద మహర్షి
గురు వాల్మీకి మహర్షి
గురు శ్రీకృష్ణ
శంకరాచార్య మధ్యమాం
గురు దత్తాత్రేయ
గురు బాబాజీ
గురు గౌతమ బుద్ధ
గురు ఆదిశంకరాచార్య
గురు రామానుజాచార్యులు
గురు జ్ఞానేశ్వర్
గురు రవిదాస్
గురు కబీర్ దాస్
గురు చైతన్య మహా ప్రభువు
గురు నానక్
గురు రాఘవేంద్ర స్వామి
గురు వీరబ్రహ్మేంద్ర స్వామి
యోగి వేమన
అస్మదాచార్య పర్యంతాం
గురు త్రైలింగ స్వామి
గురు లాహిరి మహాశయ
గురు రామకృష్ణ పరమహంస, అమ్మ శారదాదేవి
గురు వివేకానంద
గురు సాయి బాబా
గురు అరవిందో
గురు రమణ మహర్షి
గురు యోగానంద
గురు భక్తివేదాంత ప్రభుపాద
గురు మళయాళస్వామి
గురు విద్యాప్రకాశానందగిరి
గురు చంద్రశేఖర పరమాచార్య
వందే గురుపరంపరాం..

నన్ను "నేను" తెలుసుకోవటానికి

నన్ను "నేను" మార్చుకోవటానికి

"నేను" గా ఉండటానికి

మరియు అత్యుత్తమ జీవన విధానానికి

కావలసిన భక్తి,జ్ఞాన,కర్మ,ధర్మ సమాచారం ఒకేచోట తెలుగులో ఉచితంగా!

సాధారణంగా వేదాంతం తెలుసుకోవాలనే కోరిక వుంటుంది, కాని గ్రంధాలు అందుబాటులో లేవు. ఇంకొకరి దగ్గర గ్రంధాలు వుంటాయి, కాని జిజ్ఞాసువులకి ఎక్కడ ఉన్నవో తెలియదు. అలాగే కొన్ని లైబ్రరీ లో కొన్ని రకాల పుస్తకాలు మాత్రమే లభ్యం అవుతున్నాయి, అంతేగాక విలువైన గ్రంధాలు సరైన సంరక్షణ లేక కనుమరుగైపోతున్నాయి, కనుక మన అందరి కోసం భారత ప్రభుత్వం పురాతన ఆధ్యాత్మిక గ్రంధాలను సంరక్షించే నిమిత్తం ఎంతో శ్రమతో కంప్యూటరీకరణ ద్వారా ఒక చోట చేర్చుతూ ఆన్ లైన్ చేయటం జరిగింది. ఇటువంటి విలువైన జ్ఞాన సంపదను మరింత సులభంగా అందుబాటులోకి తీసుకురావటానికి సాయి రామ్ సేవక బృందం ఉడతా భక్తి గా ఇప్పటివరకి దాదాపు **5000** పుస్తకాలను వివిధ వర్గాలుగా విభజించి PDF(eBOOK) రూపంలో ఆన్ లైన్ లో ఉచితంగా అందించటం జరిగింది. కనుక ప్రతి ఒక్కరు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరు. ఇందుకు సహాయం అందించిన భారత ప్రభుత్వపు వెబ్ సైట్(డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా http://www.new.dli.ernet.in), ఆర్కైవ్ వెబ్ సైట్(https://archive.org), గూగుల్ వెబ్ సైట్(https://www.google.co.in), మైక్రోసాఫ్ట్ వెబ్ సైట్(http://www.microsoft.com) కు మేము ఋణపడివున్నాము.అలాగే ఇటువంటి బృహత్తర కార్యక్రమానికి పెద్ద మొత్తం లో గ్రంధాలను అందించిన తిరుమల తిరుపతి దేవస్థానమునకు కూడా మనం ఋణపడివున్నాము. సాయి రామ్ సేవక బృందం కోరుకొనేది ఒక్కటే, ప్రతి ఇల్లు ఆధ్యాత్మిక జ్ఞాన గ్రంధాలతో నిండిపోవాలన్నదే మా కోరిక.

ఈ గ్రంధాలను ఉచితంగా ఆన్ లైన్ లో చదువుటకు, దిగుమతి(డౌన్లోడ్) చేసుకొనుటకు గల మార్గాలు:

1) భారత ప్రభుత్వపు వెబ్ సైట్: http://www.new.dli.ernet.in లేక http://www.dli.ernet.in
2) సాయి రామ్ వెబ్ సైట్: http://www.sairealattitudemanagement.org
3) సాయి రామ్ గూగుల్ సైట్: https://sites.google.com/site/sairealattitudemanagement
4) ఆర్కైవ్ వెబ్ సైట్: https://archive.org/details/SaiRealAttitudeManagement

ఈ జ్ఞాన యజ్ఞం పై గల సలహాలు,సూచనలకు సేవక బృందాన్ని సంప్రదించుటకు: sairealattitudemgt@gmail.com

సాయి రామ్ భక్తి,జ్ఞాన సమాచారం: https://www.facebook.com/SaiRealAttitudeManagement

సాయి రామ్ భక్తి,జ్ఞాన సంబంద వీడియోలు: https://www.youtube.com/user/sairealattitudemgt

ఈ జ్ఞాన యజ్ఞంలో ప్రతి ఒక్కరు పాల్గొని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని,మీరు సంతృప్తులైతే మరొక సాధకునికి, జిజ్ఞాసువులకు మార్గం చూపించగలరని ఆశిస్తున్నాము. మీరు చదువుకోవటంలో ఏమైనా ఇబ్బంది కలిగితే సేవక బృందంను సంప్రదించగలరు. ఒకవేళ మా సేవలో ఏమైన పొరపాటు వస్తే మన్నించగలరు.

ఈ గ్రంధపు భారత ప్రభుత్వ డిజిటల్ లైబ్రరీ గుర్తింపు సంఖ్య: 2020050016440


గమనిక: భక్తి,జ్ఞాన ప్రచారార్ధం **ఉచితంగా eBook** రూపంలో **భారత ప్రభుత్వపు** సహాయంతో ఇవ్వడం జరిగింది. ఈ గ్రంధముపై వ్యాపార,ముద్రణ హక్కులు రచయిత,పబ్లిషర్స్ కి గలవు, కనుక వారిని సంప్రదించగలరని మనవి చేసుకొంటున్నాము.

Sai**R**eal**A**ttitude**M**anagement(SAI RAM) - సాయి నిజ వ్యక్తిత్వ నిర్వహణ(సాయి రామ్)

* సర్వం శ్రీ సాయినాధ పాద సమర్పణమస్తు *

భారత ప్రభుత్వపు వెబ్ సైట్ - డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా

http://www.new.dli.ernet.in



అతి విశిష్టం ఈ దానం!

స్వామి వివేకానంద

"దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం" అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్న్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.



రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని ఝళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజా పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, జవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన 'ఇచ్ఛ' (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. "నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది" అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖

మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

ఓం.

శ్రీమదాంజనేయ పరబ్రహ్మ

నీతిశతకము.

(అర్థ తాత్పర్య సహితము.)

బ్రహ్మశ్రీ అష్టావధాని

నేమి సుబ్రహ్మణ్య భాగవతారు గారిచే

నాంధ్రీకరింపబడినది.

ప్రకాశకులు,

మునిపాటి సుందరరామయ్య.

[illegible] 1000 ప్రతులు.

నెల్లూరు, కృష్ణానంద ముద్రాక్షరశాలయందు,

కొండూరి నారాయణరావు గారిచే ముద్రింపబడినది.

1932 సం॥.

[వెల రు 0—3—0.

విజ్ఞప్తి.

ఇది "నీతిశాస్త్రము" లోని శ్లోకముల కాంధ్రీకరణము. భావములు, సుమతీశతకము, కుమారశతకము మున్నగు చిన్ని శతకములలోని పద్యముల భావములవలె పసిబాలురికంత సులభములు గాకున్నను, నైతికజ్ఞాన ప్రబోధకములును, ధర్మమార్గసూచకములును, గావున బాలురకిది యవశ్యము పఠనీయమగు శతకమని నాముఖ్యాభిప్రాయము. ఇట్టి భావములుగల శ్లోకములనుగాని, పద్యములనుగాని బాలురచే పసిప్రాయముననే చదివించినయెడల నవి శిలాక్షరములై యాజన్మాంతము స్మరింపగలవు. పిల్లలకేగాక పెద్దలకుగూడ నిందలి వాక్యరత్నము లమూల్యములు.

మూలగ్రంథముయొక్క శ్లోకములలోని యంశములను చక్కగ నాంధ్రీకరించిరి. శైలి మధురమై చదువరుల కానందముగలుగ జేయుచున్నది. సమర్థతగల యుపాధ్యాయుడు దీని విద్యార్థులచే చక్కగ పఠింపజేయ గలడు.

ఏలూరు,
11—2—28.

(Sd) జి. వి. రామమూర్తి, బి. ఏ., యల్., టి.
స్కూల్సు డిప్యూటీయినిస్పెక్టరు, ఏలూరు రేంజి.



శ్రీరస్తు.

శుభమస్తు—అవిఘ్నమస్తు.

నీతిశతకము

శ్రీ గౌరీతనయు, దయా
సాగరు గణనాథుఁ దలఁచి ♦ సంస్కృత సుశ్లో
కాగత నీతులఁ గొన్నిటి
బాగుగ నాంధ్రమునఁ దెలియఁ ♦ బలుకుదు వత్సా. 1

ప్ర. శ్రీ = సంపత్కరుఁడైన, గౌరీతనయున్ = పార్వతీదేవియొక్క కుమారుడున్నూ, దయాసాగరున్ = కరుణా సముద్రుడున్నూ (అయిన) గణనాథున్ = గణేశ్వరుడగు విఘ్నేశ్వరుని, తలచి = ధ్యానించి, వత్సా = ప్రియమైన (బిడ్డా), సంస్కృత సుశ్లోకాగతనీతులన్ = సంస్కృత శ్లోకములయందలి నడవడికలను, కొన్నిటిన్ = కొన్నింటిని, బాగుగన్ = చక్కగా, ఆంధ్రమునన్ = తెనుగుబాసలో, తెలియన = ఎరుకపడునట్లుగా, పలుకుదున్ = చెప్పుదును.

తా. ప్రియమైన బిడ్డా! పార్వతీదేవియొక్క కుమారుడున్నూ, కరుణాసముద్రుడున్నూ అయిన విఘ్నేశ్వరుని ధ్యానించి, గీర్వాణభాషలో నున్న కొన్ని మంచి నడవడికలను తెనుగు బాసతో జెప్పుచున్నాను.

కం. తలతున్ గుడిగుంటాన్వయ
లలితాంభోరాశి సోము • లక్ష్మీపతినిన్
విలసద్గుణు మద్గురుని
స్తులతర వాక్పటిమసందఁ • దొలుతన్ వత్సా. 2

టీ. వత్సా! తొలుతన్ = మొట్టమొదట, గుడిగుంటాన్వయ ....సోమున్ = గుడిగుంట వంశమునకు చంద్రుడున్నా, విలసద్గుణున్ = మంచిగుణములు గలిగి పూజ్యులును, మద్గురున్ = నాకు గురువుగారును (అయిన) లక్ష్మీపతినిన్ = లక్ష్మీపతిగారిని, నిస్తులతర = సాటి లేని, వాక్పటిమన్ = మాటల పొందికను, అందన్ = పొందుటకు. తలతున్ = భావింతును.

తా. బిడ్డా! పూజ్యులును, నాకు గురువుగారును యగు గుడిగుంట లక్ష్మీపతిగారిని భావింతును.

కం. నన్నయ తిక్కనలం బె
ద్దన్నన్ బోతనను మఱియు • నాంధ్రాంగనకున్
వన్నియఁ దెచ్చిన సుకవుల
నెన్నుదు మత్కావ్యసిద్ధి • కెంతయువత్సా. 3

టీ. వత్సా! నన్నయన్ = నన్నయభట్టును, తిక్కనన్ = తిక్కన కవిని, పెద్దన్నన్ = అల్లసాని పెద్దన్నగారిని, పోతనన్ = బమ్మెర పోతనామాత్యుని, మరియున్ = యింకను, ఆంధ్రాంగనకున్ = తెనుగు భాషయను చెలువకు, వన్నియన్, = శోభను, తెచ్చిన = తెచ్చినట్టి, సుకవులన్ = సత్కవులను, మత్కావ్యసిద్ధికి = నా గ్రంథపరిపూర్తి నిమిత్తము, ఎంతయున్ = మిక్కిలి, ఎన్నుదున్ = పొగడుదును.

తా. బిడ్డా! నాయీ గ్రంథపరిపూర్తికై తెనుగుబాసను శోభింప జేసిన, నన్నయ, తిక్కన, పెద్దన, పోతన, మొదలగు కవుల నెల్లరను పొగడుగును.

క. జననియగు ఋతము, జ్ఞానము
జనకుడు, ధర్మంబు భ్రాత ♦ శాంతియెకాంతా
మణి, దయనెచ్చెలి, తాలిమి
తనయుండని పలికె ధర్మ ♦ తనయుడువత్సా.　　　　4

టీ. వత్సా! ధర్మతనయుడు = ధర్మరాజు, ఋతము = సత్యము, జనని = తల్లి, అగుచ్ = అగును, జ్ఞానము = వివేకము, జనకుడు = తండ్రి, ధర్మంబు = ధర్మము, భ్రాత = సోదరుడు, శాంతియే = శాంతమే, కాంతామణి = భార్య, దయ = కరుణ, నెచ్చెలి = చెలికాడు, తాలిమి = ఓర్పు, తనయుడు = కుమారుడు, అని = అగునని, పలికెన్ = చెప్పెను.

తా. బిడ్డా! సత్యమేతల్లి, జ్ఞానమేతండ్రి, ధర్మమే సోదరుడు, శాంతమే భార్య, కరుణయే మిత్రుడు, ఓరిమియే కుమారుడు, అని ధర్మరాజు చెప్పెను.

క. మానప్రాణంబుల నభి
మానం బాచంద్రతార ♦ మగునక్కతనన్
మానాభి రక్షణంబే
మానవ ధర్మమనిపల్కె ♦ మారుతి వత్సా.　　　　5

టీ. వత్సా! మారుతి = వాయుపుత్రుడగు భీముడు, మానప్రాణంబులన్ = మానము, ప్రాణము, అను యీ రెంటియందు, అభిమానంబు = మానము, ఆచంద్రతారమగున్ = చంద్రుడు, నక్షత్రములు ఉన్నంత

కాలము ఉండునది, అకృతవన్ = అకారణముచే, మానాభిరక్షణంబే = మానసంరక్షణమే, మానవధర్మమని = మనుష్యులకు ముఖ్యమగు ధర్మమని, పల్కెన్ = చెప్పెను.

తా. బిడ్డా ! మానము, ప్రాణము యను రెంటియందును, చంద్రుడు నక్షత్రములు యున్నంతకాలము స్థిరముగా నిలుచునది మానమేయగును. కాన మానమునే రక్షించుకొనవలయును.

క. అవనీసురులకు భోజన

మవనిన్ గోవులకుఁ గసవు ♦ నభిమతమౌ ; లే

జవరాలికిఁ బతిరాకయు,

బవరము తనకిష్టమనియెఁ ♦ బార్థుఁడువత్సా. 6

టీ. వత్సా ! పార్థుడు = అర్జునుడు, అవనీసురులకున్ = బ్రాహ్మణులకు, భోజనము = (ఇతరులయింట) భోజనము సేయుట, అవనిన్ = లోకమున, గోవులకున్ = ఆవులకు, కసవు = లేతగడ్డి, లేజవరాలికి = వయస్సులోనున్న స్త్రీకి, పతిరాకయున్ = పెనిమిటి రాకయును, తనకున్ = ఆయర్జునునకు, పవరము = యుద్ధము, ఇష్టమనియెన్ = ప్రియమని చెప్పెను.

తా. బిడ్డా ! బ్రాహ్మణులకు యితరులయింట భోజనము సేయుటయు, ఆవులకు లేత గడ్డియు, వయస్సులోనున్న స్త్రీకి భర్తయొక్క రాకయు, తనకు యుద్ధము సేయుటయు యిష్టమని యర్జునుడు చెప్పెను.

క. పరనారిం దల్లివలెన్

బరధనమును మంటిపెల్ల ♦ వలె, తనపోల్కిన్

ధరఁగల భూతములంగను

నరుఁడుత్తముఁడనుచు ♦ బల్కె ,నసులువత్సా. 7

టీ. వత్సా! నకులుడు = నకులుడు, పరనారిన్ = పరస్త్రీని, తల్లివలెన్ = తల్లివిధముగానున్నా, పరధనమును = ఇతరుల సొత్తును, మంటిపెళ్లవలెన్ = మన్నువలెను, ధరన్ = ప్రపంచమున, కల = ఉన్న, భూతములన్ = ప్రాణులను, తనపోల్కిన్ = తనవలెనే, కను = చూచునట్టి, నరుడు = మనుష్యుడు, ఉత్తముడనుచున్ = గొప్పవాడని, పలికెన్ = చెప్పెను.

తా. బిడ్డా! పరస్త్రీని తల్లివలెను, యితరుల ధనమును మన్ను వలెను, సమస్తభూతములను తనవలెను చూచువాడు ఉత్తముడని నకులుడు చెప్పెను.

క. నిత్యము గాదీదేహ మ
నిత్యంబులు వైభవములు ♦ నిరతంబును దు
ర్మృత్యువు వెనుకొనియున్న ద
గత్యము ధర్మంబొనర్పఁ ♦ గడగుమువత్సా. 8

వత్సా! దేహము = శరీరము, నిత్యముగాదు = శాశ్వతముగాదు, వైభవములు = ఐశ్వర్యములు, అనిత్యంబులు = అస్థిరములు, నిరతంబును = ఎప్పుడును, దుర్మృత్యువు = చెడ్డదియైన మృత్యుదేవత, వెనుకొనియున్నది = వెన్నంటియున్నది, అగత్యము = అవసరముగా, ధర్మంబు = ధర్మము, ఒనర్పన్ = చేయుటకు, కడగుము = ప్రయత్నించుము.

తా. బిడ్డా! శరీరము, ఐశ్వర్యము శాశ్వతమైనవికావు. చావు వెన్నంటియున్నది. కాన ధర్మముచేయుము.

క. నెమ్మివసింతురు నీదే
హమ్మునఁ గామాదిచోరు ♦ లాఱుగ్వురు సుజ్ఞా
నమ్మను రతనము దొంగిల
నెమ్మనమునఁ దలఁచి నీతి ♦ నెగడుమువత్సా! 9

టీ. వత్సా ! నీదేహమ్మునన్ = నీశరీరమునందు, కామాదిచోరులు = కామము, క్రోధము, లోభము, మోహము, మదము, మాత్సర్యము, అను దొంగలు, ఆఱ్వురు = ఆఱుగురు, సుజ్ఞానమ్మను = వివేకముఅను, రత్నమున్ = రత్నమును దొంగిలన్, = దొంగిలించుటకై, వసింతురు = కాపురముందురు, నెమ్మనమునన్ = మనస్సున, తలచి = ఆలోచించి, నీతిన్ = బుద్ధితో, నెగడుము = ప్రవర్తింపుము.

తా. బిడ్డా ! నీదేహమందలి జ్ఞానమను రత్నమును దొంగిలించుటకు, కామము మొదలుగాఁగల ఆఱుగురు దొంగలు వేచియున్నారు. కాన వివేకము గలిగి వారిని చేరనీయకుము.

క. చూడనగు మేడిపూవుల
పోడిమిఁ దెల్లనగు కాక ♦ ములఁ జేపలకా
ళ్లాడలఁ జూడందగు ; పూ
బోడుల హృదయంబుఁ దెలియఁ ♦ బోలదువత్సా. 10

టీ. వత్సా ! మేడిపూవులన్ = మేడిపువ్వులను, పోడిమన్ = బుద్ధికుశలతచే, చూడనగున్ = చూడవచ్చును, తెల్లనగు = తెలుపురంగుగల, కాకములన్ = కాకులను, చేపల కాళ్లాడలన్ = చేపల అడుగులను, చూడదగున్ = చూడవచ్చును, పూబోడుల = స్త్రీలయొక్క, హృదయంబున్ = మనస్సును, తెలియన్ = తెలిసికొనుట, పోలదు = శక్యముగాదు.

తా. బిడ్డా ! మేడిపువ్వులనైనను చూడవచ్చును. తెల్లని కాకులనైనను చూడవచ్చును. చేపల అడుగులనైనను తెలిసికొనవచ్చును. కాని స్త్రీల మనస్సులను తెలిసికొనలేము.

క. ధనదాత కన్న దాతకు
ననిలోఁ బిఱుతివియనట్టి ♦ యలఘునకు, జగం

బున నప్పులేనివానికి
ననియె నమస్కృతులొనర్తు ♦ ననిహరివత్సా. 11

టీ. వత్సా ! హరి = విష్ణు, ధనదాతకున్ = డబ్బు దానము చేయు వానికిని, అనిలోన్ = యుద్ధములో, పిఱుతివియనట్టి = వెన్ను జూపనట్టి, అలఘునకున్ = గొప్పవానికిని, జగంబున = ప్రపంచమున, అప్పులేని వానికిన్ = ఋణములేని వానికిని, నమస్కృతులు = నమస్కారములు, ఒనర్తును = చేయుదును, అని = అని చెప్పి, అనియెన్ = చెప్పెను.

తా. బిడ్డా ! ధనము దానము చేయువానికిని అన్నదానము చేయు వానికిని, యుద్ధమున వెనుదిరుగని వానికిని, ఋణము లేనివానికిని నమస్కరింతునని కృష్ణుడు చెప్పెను. (అనగా వీరునలుగురు ఉత్తములు)

క. తనధనము బ్రహ్మ విదులకు
తనజవ్వనమును గులాంగ ♦ నకు, బ్రాణమునే
లినవాని కార్యములకున్
వినియోగింపవలె, కర్ణ ♦ విదితముపత్సా. 12

వత్సా ! తన ధనమున్ = తన డబ్బును, బ్రహ్మవిదులకున్ = బ్రహ్మవేత్తలకును, తనజవ్వనమును = తనయౌవనమును, కులాంగనకున్ = భార్యకును, ప్రాణమున్ = జీవమును, ఏలినవాని = పోషించినవాని, కార్యములకున్ = పనులకొఱకును, వినియోగింపవలెన్ = ఉపయోగింపవలెను, కర్ణవిదితము కర్ణునిచే తెలుపబడినది.

తా. బిడ్డా ! మనుష్యుడు తన డబ్బును బ్రహ్మవేత్తలకొఱకును, తన యౌవనమును భార్యయందును, తన జీవమును స్వామికార్యములకును ఉపయోగింపవలెను.

క. తనువంతటికి శిరము, లో
చన మింద్రియముల, లవణము ♦ షడ్రసముల, స
ర్వనదుల జలము ప్రధానం
బని ధీవిదులంద్రు దీని ♦ నగయుమువత్సా. 13

టీ. వత్సా ! తనువంతటికిన్ = శరీరమంతటికిని, శిరము = శిరస్సు, ఇంద్రియములన్ = సర్వేంద్రియములలోను, లోచనము = కన్ను, షడ్రసములన్ = ఆరురసముల (రుచుల) యందును, లవణము = ఉప్పును, సర్వనదులన్ = సమస్త నదులలోను, జలము = ఉదకము, ప్రధానంబని = ముఖ్యమైనదని, ధీవిదులు = బుద్ధిమంతులు (పెద్దలు), అంద్రు = చెప్పుదురు, దీనిన్ = యీవిషయమును, అరయుము = విచారింపుము.

తా. బిడ్డా ! శరీరమంతటికి శిరస్సును, అన్ని యింద్రియములలోను కన్నులును, ఆరు రసములలోను ఉప్పును, ముఖ్యములని పెద్దలు చెప్పుదురు.

క. ఘటములు వేరగు మన్నొ
క్కటియె, నగలు వేరులైనఁ గాంచనమొకటే
యటు తనువులు వేఱైనను
నెటులం బరమాత్మయొక్కఁ ♦ డేయగువత్సా. 14

టీ. వత్సా ! ఘటములు = కుండలు, వేఱగున్ = వేఱువేఱుగా నున్నవి, మన్ను, ఒక్కటియె = ఒక్కటే, నగలు = ఆభరణములు, వేఱులైన = వేఱువేఱుగా నున్నను, కాంచనము = బంగారము, ఒకటే = ఒక్కటే, అటు = ఆవిధముగా, తనువులు = శరీరములు, వేఱైనను = వేఱువేఱుగా నున్నను, ఎటులన్ = ఏవిధముగానైనను, పరమాత్మ = పరమాత్మ, ఒక్కడే = ఒక్కడేయగును.

తా. ఓ బిడ్డా! కుండలు ఎన్నిరూపములుగా నున్ననూ మన్నొక్క టియే, నగలు ఎన్నిరూపములుగా నున్ననూ బంగారము ఒక్కటియే [illegible]లు వేలువేలుగానున్ననూ పరమాత్మ ఒక్కఁడేయగును.

క. గురుబంధులు ధనరతులకు,
గురుభయ వ్రీడా[illegible]కాము ♦ కులకు, సుఖము ని
ద్రయుఁ జదువరులకున్, బ
క్వరుచులు క్షుధాతురులకుఁ ♦ గానమువత్సా. 15

ప. నాన్నా! [illegible]రతులకున్ = [illegible]యందు ఆశగలవారికి, గురు [illegible]లు = గురువులు, [illegible]వులు, కాముకులకున్ = కామాతురులకు ([illegible]కు), [illegible] [illegible] భయమును, సిగ్గును, చదువరు[illegible] = [illegible]గలవారికి, సుఖమున = సౌఖ్యము, నిద్రయున్ = నిద్రయును, [illegible] = ఆకలిచే బాధపడువారికి, పక్వ = [illegible], [illegible] = [illegible]గానున్నవి, కానము = చూడము (అనగా [illegible]లేదు.)

తా. బిడ్డా! ధనవ్యసనముగలవారికి గురువుగాని బంధువులుగాని [illegible]రు. [illegible] భయముగాని సిగ్గుగాని, ఉండదు. చదువునందాసక్తిగలవానికి సౌఖ్యముగాని నిద్రగాని యుండదు. ఆకలిగొన్నవారికి రుచిగాని పక్వముగాని ఉండదు.

క. దాతకు లేమియు, లోభికి
నాతత ధనమధమునకుఁ జి ♦ రాయువు, మృతి వి
జ్ఞాతకు, కులునకు దాస్యము
కాతరునకుఁ బాలనంబుఁ ♦ కలిలోవత్సా. 16

టీ. వత్సా! కలిలో = కలియుగములో, దాతకున్ = దానము చేయు నుద్దేశము గలవానికి, లేమియున్ = దరిద్రమును, లోభికిన్ = లోభివానికి, అతత ధనము = ఎంతో డబ్బును, అధమునకున్ = పాపాత్మునకు, చిరాయువు = దీర్ఘాయుష్యమును, విఖ్యాతకున్ = తెలిసినవానికి, మృతి = చావున్ను, కులునకున్ = మంచి వంశములో బుట్టినవానికి, దాస్యము = నౌకరీవృత్తిచే జీవించుటయును, కాతరునకున్ = అల్పునకు, పాలనంబు = పరిపాలనము (సంప్రాప్తమగుచున్నవి.)

తా. బిడ్డా! కలియుగమున దాత దరిద్రుడగుచున్నాడు. లోభి ధనవంతుడగుచున్నాడు. దుర్మార్గుడు చాలకాలము జీవించుచున్నాడు. మంచివాడు వేగముగా చనిపోవుచున్నాడు. మంచి వంశములో బుట్టిన వాడు నౌకరీవృత్తితో జీవించుచున్నాడు. అల్పుడు పరిపాలన చేయు చున్నాడు,

క. వనితావియోగమును, ఋణ
మును నపవాదియును, లేమి ♦ సఖ్యుల సంద
ర్శనము, మఱినీచసేవయు
ననలము లేకయె దహించు ♦ నాత్మను వత్సా. 17

టీ. వత్సా! వనితావియోగమును = భార్యలేకయుండుటయును, ఋణమును = అప్పును, అపవాదయును = నిందయును, లేమిన = దరిద్రదశలో, సఖ్యుల = ఇష్టులయొక్క, సందర్శనము = కనబడుటయు (రాక) మఱిన్ = యింకను, నీచసేవయున్ = అల్పులను సేవించుట యును, ఆత్మను = మనస్సును, అనలము = నిప్పు, లేకయె = లేకుండగనే, దహించున్ = తగులబెట్టును.

తా. బిడ్డా! భార్యావియోగము, అప్పు, నింద, దరిద్రదశలో యిష్టులరాక, అల్పులసేవ, అను యీ అయిదున్ను నిప్పులేకుండగనే మనస్సును తగులబెట్టును.

క. తరుణీ పుస్తకధనములు
పరులకిడం దిరిగిరావు ♦ వచ్చినవరుసన్
దరుణి చెడి, చినిగి పొత్తము
తిరిగిఘనం బరుగుదెంచు తథ్యమువత్సా. 18

టీ. వత్సా ! తరుణి = ఆడుది, పుస్తక = పుస్తకము, ధనము = సొమ్ము, పరులకు = యితరులకు, ఇడన్ = ఇచ్చినచో, తిరిగి = మరల, రావు = చేరవు, వచ్చినన్ = ఒకవేళ చేరిననూ, వరుసన్ = క్రమముగా, తరుణి = ఆడుది, చెడి = భ్రష్టయి, పొత్తము = పుస్తకము, చినిగి = చిరిగి, ఘనంబు = డబ్బు, తిరిగి = కొఱతపడి, అరుగుదెంచున్ = వచ్చును, తథ్యము = నిజము.

తా. వత్సా ! ఆడుది, పుస్తకము, డబ్బు అను మూటిని యితరులకు ఇచ్చినచో తిరిగి చేరవు. చేరినను ఆడుది భ్రష్టయి వచ్చును, పుస్తకము చినిగిపోయి వచ్చును, డబ్బు కొఱతపడి వచ్చును. ఇది నిజము.

క. తెలుపకు మాయుర్విత్తం
బులు గృహకల్లోలమీవి ♦ పూజ్యత మంత్రం
బలతియు నౌషధమును, పొలం
తుల కలయిక నేరికేని ♦ తొమ్మిదివత్సా. 19

టీ. వత్సా ! ఆయువు = జీవితకాలము, విత్తంబులు = ధనము, గృహకల్లోలము = ఇంటిలోనికలత, ఈవి = దానము, పూజ్యత = మానము, మంత్రంబు = రహస్యము, అలతి = అవమానము, ఔషధము = మందు, పొలతులకలయిక = స్త్రీలతో గూడుట, తొమ్మిది = యీపైనచెప్పిన తొమ్మిదియు, ఏరికేనిన్ = ఎవ్వరికిని, తెలుపకుము = చెప్పకుము.

తా. బిడ్డా ! ఆయువు, ధనము, గృహచ్ఛిద్రములు, [illegible], [illegible], గహాస్యము, ఔషధము, అవమానము, స్త్రీలతోఁ గూడుట, [illegible] టని ఇతరులతో చెప్పరాదు.

క. వనితాసుత పశుధనములు
ఋణానుబంధమునఁ గలుగు ♦ ఋణమువిడి[illegible] చెం
టనె బోవునట్టి వానికి
మనమునను విచారమూన ♦ మానుమువత్సా. 20

టీ. వత్సా ! వనితా = స్త్రీ అనఁగా భార్య, [illegible] పశువులు, ధనము = డబ్బు, ఋణానుబంధమునన్ = [illegible], గలుగున్ = సంప్రాప్తమగును, ఋణము = ఋణ[illegible], [illegible] తీరిపోయినవంటనే, పోవును = [illegible] వానికిన్ = అట్లు నశించుచుండు [illegible], మనమునన్ = [illegible], విచారము = దుఃఖము, ఊనన్ = పొందుట, మానుము = [illegible].

తా. బిడ్డా ! భార్య, బిడ్డలు, పశువులు, ధనము ఋణానుబంధమునుబట్టి కలుగును, అట్టిఋణము తీరగానే పోవును. ఇట్టి [illegible] యమాయి విచారపడరాదు.

క. పరదూషకుండు, లోభియు,
మరియున్నిగ మోక్షవిధుల మానినవాఁడున్,
చిరకోపి, కర్మచండా
లురు ; కులచండాలుఁడధికుఁ ♦ డుజూమీవత్సా. 21

టీ. వత్సా ! పరదూషకుండు = ఇతరుల నిందించువాఁడు, [illegible] పనినిగొట్టువాఁడు, మరియున్ = [illegible], [illegible]

శ్రుతు - వేదములయందు, ఉక్త = చెప్పబడిన, విధులకుఁ = సంబంధ మైన కర్మలను, మానినవాఁడుఁ = విడిచిపెట్టినవాడును, చిరకోపి = దీర్ఘ కోపము గలవాఁడును, కర్మచండాలురు = కర్మము వలనఁ జండాలురు, నలుగురు, యీపైన చెప్పినవారికన్న, జాతిచండాలుఁడు = జాతి చండాలుఁడు (పంచమజాతివాఁడు) అధికుఁడు కాఁడు = గొప్పవాఁడు కాఁడు.

తా. విద్వా! ఇతరుల నిందించువాఁడు, లోభివాఁడు, వేదములయందు జెప్పఁబడిన సంబంధమైన కర్మలు విడిచినవాఁడు, దీర్ఘక్రోధము గలవాఁడు, నలుగురు కర్మచండాలురు. వీరికన్న జాతిచండాలుఁడు ఉత్తముఁడు.

క. తనయుఁ డుదయించి నప్పుడు
యనిగెలిచి, సేనకుఁబలెఁ గద ♦ ప్రాణంబులు వో
యిన, బదిమారులేడుగఁబడ
చిన మిత్రునిఁ బోల్చిచూడఁ ♦ జెల్లునువిద్వా. 22

టీ. విద్వా! తనయుఁడు - కుమారుఁడు, ఉదయించినప్పుడు - పుట్టినప్పుడు, శత్రువుల ప్రాణము పట్టి గెలిచి, ఒకఁడు చెప్పవలెను, ప్రాణంబులువోయిన - పడిసంవత్సరములు గడచిన, గ్రాసమునకు లేక, పదియారేండ్లు గడచిన - పదిమారులు సంవత్సరములు గడచినవెనుక, మిత్రునిపోల్చిన - స్నేహితునిగా నెంచి, మన్నించవలెను - చూపవలెను.

తా. విద్వా! కుమారుని జయించినప్పుడు సంతోషించుము, పదియేండ్లు గడచినంత స్వీకరింపవలెను, పదునారేండ్లప్రాయములు చొచ్చినపిమ్మట స్నేహితునిగా జూడవలెను.

క. తొలిరేయిండ, ప్రేతధూమము
మలిన జలము, వయసుమీరు ♦ మగనిని రతిమింటఁ

గలిరేఁ బెరుగన్నము దిను
టలు నాయువు మానవుల క • డంచునువత్సా! 23

టీ. వత్సా! తొలియెండ = ఉదయకాలమందలి యెండనుబడుట, ప్రేతధూమము = పీనుగుపొగసోకుట, మలినజలము = మురికినీటిని త్రాగుట, వయసుమీరు మగువ సురతము = తనకన్న పెద్దదగుస్త్రీతో సంభోగము చేయుట, కలిన్ = యీకలియుగమందు, రే = రాత్రులయందు, పెరుగన్నముదినుట = అన్నములో పెరుగుపోసికొని తినుట, మానవులకున్ = మనుష్యులకు, ఆయువున్ = జీవితకాలమును, అడంచున్ = క్షీణింపజేయును.

తా. బిడ్డా! ఉదయకాలపు యెండపడుటయు, పీనుగుపొగసోకుటయు, మురికినీరు త్రాగుటయు, తనకన్న పెద్దదగుస్త్రీతో సంభోగము చేయుటయు, రాత్రులయందు పెరుగిన్నను తినుటయు, యీకలియుగములో ఆయువును క్షీణింపజేయును.

క. కడయెండ, హోమపుంబొగ,
చెడనిజలము, వయసులొచ్చు • చెలికలయికయున్
బుడమింబాలన్నము సా
పడుట నిశలనాయువధిక • పరచునువత్సా. 24

టీ. వత్సా! కడయెండ = సాయంకాలపు యెండపడుటయు, హోమపుంబొగ = అగ్నియందు నేయిమొదలగు వస్తువులను వేల్చునపుడు వెడలు పొగసోకుటయు, చెడని జలము = స్వచ్ఛమైన నీరుత్రాగుటయు, వయసులొచ్చు చెలికలయికయున్ = తనకన్న చిన్నదానితో కూడుటయు, నిశలన్ = రాత్రులయందు, పాలన్నము = అన్నములో పాలు పోసికొని, సాపడుట = తినుటయు, ఆయువున్ = జీవితకాలమును, అధిక పరచున్ = వృద్ధిజేయును,

తా. బిడ్డా! సాయంకాలపు యెండయు, హోమపు పొగయును, లేత నీరు త్రాగుటయు, తనకన్న చిన్నదానితో కలియుటయు, రాత్రులయందు పాలన్నము తినుటయు, వయస్సును వృద్ధిపరచును,

క. గోవాఁకటి, సింగములు మూ
డావిధిఁ బులులైదు పొడము ♦ నైననధర్మ
ప్రావృతమున నయ్యవి చెడు
గోవులు ధర్మమున వృద్ధిఁ ♦ గొను నోవత్సా. 25

టీ. వత్సా! గోవాఁకటి — ఆవు ఒక్కొక్కటిగాను, సింగములు = సింహములు, మూడు — మూడుగాను, ఆవిధిన్ — ఆప్రకారముగానే, పులులు — పెద్దపులులు, ఐదు — ఐదుగాను, పొడముఁగాక = పుట్టును, ఐనన్ — ఐనప్పటికిన్ని, అధర్మప్రావృతమునన్ — అధర్మపువాడుకవల్ల, అయ్యవి = ఆపులి, సింహములయొక్క వృద్ధి, చెడున్ = నశించును, గోవులు — ఆవులు, వృద్ధి — అభివృద్ధిని, గొనును = పొందును.

తా. బిడ్డా! ఆవుయొక్కటి పుట్టును. సింహములు మూడేసియు, పులులు అయిదేసియు, పుట్టును. కాని ధర్మముచే వీనిసంతతి నశించును, ధర్మసంతానమగుటచే గోవులు వృద్ధిపొందును.

క. ఉత్తమము స్వార్జితము, పితృ
దత్తము మధ్యమము, భ్రాతృ ♦ ధనమధమంబౌ
చిత్తమునఁ దలపు వనితా
విత్తంబధమాధమంబు ♦ వినరా వత్సా. 26

వత్సా! స్వార్జితము = తానుగడించుకొన్న సొమ్ము, ఉత్తమము = ఉత్తమమైనది, పితృదత్తము = తండ్రిచే సంపాదింపబడి యియ్యబడిన సొమ్ము

మధ్యమము = మధ్యమమైనది, భ్రాతృధనము = సోదరులచే సంపాదింప బడి యివ్వబడినసొమ్ము, అధమము = నీచమైనది, ఔర = అగును, వనితా విత్తము = స్త్రీలవల్ల యివ్వబడినసొమ్ము, అధమాధమంబు = మిక్కిలి నీచ మయినదని, చిత్తమునకా = మనస్సునందు, గలుగు = ఊహించుము.

తా. బిడ్డా! తానుగడించుకొన్న సొమ్ము ఉత్తమము, తండ్రిగడించి యిచ్చినసొమ్ము మధ్యమము, సోదరులవల్ల యివ్వబడినసొమ్ము అధమము, స్త్రీలవల్ల యివ్వబడినసొమ్ము అధమాధమము.

క. తమ కులవృత్తిన్ మనుట
యుత్తమము, కృషిన్ మధ్యమంబు • దాస్యమ్మునొన
ర్చి మనుట యధమంబగు, చౌ
ర్యమునను జీవింప మృత్యు • నగు నోవత్సా. 27

టీ. వత్సా! తమ కులవృత్తిన్ = తమజాతిసంబంధమైన విద్యచేత మనుట = జీవించుట, ఉత్తమము = శ్రేష్ఠమయినది, కృషిన్ = వ్యవసా యమువలన జీవించుట, మధ్యమము = మధ్యమమయినది, దాస్యమ్ము = సేవకత్వము, ఒనర్చి = చేసి, మనుట = జీవించుట, అధమంబగు = నీచ మయినదగును, చౌర్యమునన్ = దొంగతనమువలన, జీవింపన్ = బ్రతు కుట. మృత్యువగును = చావులేటస్థించును — అనగా దానికంటెచావే మేలు.

తా. బిడ్డా! తమ కులవృత్తివల్ల జీవించుట ఉత్తమము, వ్యవసాయ మువలన జీవించుట మధ్యమము, సేవకావృత్తిచే జీవించుట నీచము, దొంగి లించి జీవించుట మృత్యువు.

క. క్షణకాలం బుత్తమునెడఁ
గనమధ్యమునందు రెండు • గడియలు, నొకరే

యి నొకపవ లధమునెడ, దు
ర్గుణునెడఁ జచ్చువఱకుండుఁ ♦ గోపము వత్సా. 28

టీ. వత్సా! కోపము = క్రోధము, ఉత్తమునెడన్ = ఉత్తముని యందు, క్షణకాలము = క్షణము మాత్రమున్ను, మధ్యమునందు = మధ్యమునియందు, రెండుగడియలు = రెండుగడియలున్ను, అధమునెడన్ = నీచునియందు, ఒక రేయి ఒకపవలును = ఒకరాత్రి ఒకపగలున్ను, దుర్గుణునెడన్ = దుర్మార్గునియందు, చచ్చువరకున్ = బ్రతికి యున్నంతవరకును ఉండున్ = ఉండును.

తా. బిడ్డా! ఉత్తమునియందు క్షణకాలము, మధ్యమునియందు రెండుగడియలు, నీచునియందు ఒకరాత్రి ఒకపగలును, దుర్మార్గునియందు బ్రతికియున్నంతవరకును కోపముండును.

క. తనయాత్మఁ దోచినటుజే
సిన సుఖమగు, గురువుచెప్పు ♦ చేతలఁ బ్రియమగుం
గను, పరబోధల నాశన
మునుగను, ప్రళయంబు స్త్రీల ♦ బుద్ధులవత్సా. 29

టీ. వత్సా! తనయాత్మ దోచినటు = తన బుద్ధికి తోచినట్లు, చేసినన్ = చేయగా, సుఖమగున్ = సౌఖ్యముకలుగును, గురువు చెప్పు చేతలన్ = గురువుగారు చెప్పినట్లు చేసిన, ప్రియమగునన్ = మేలును బొందును, పరబోధలన్ = ఇతరులు చెప్పినప్రకారము చేసిన, నాశనమును గనున్ = వినాశము బొందును, స్త్రీలబుద్ధులన్ = స్త్రీలు చెప్పునట్లు చేసిన, ప్రళయంబు = మృత్యువగును.

తా. బిడ్డా! తనకు దోచినట్లు చేసిన సుఖమును, గురువుచెప్పినట్లు చేసిన మరింతమేలును, యితరులు చెప్పినట్లు చేసిన నాశనమును, స్త్రీలు చెప్పునట్లు చేసిన మృత్యువును బొందుదురు.

క. ఆకలిగల యతిథిన్ విడి
వాకిట, నాపోశనంబుఁ ♦ బట్టుటలెల్లం
జేకొని కల్లుఁ ద్రావుటగా
దే, కుడుచుటగోపలలముఁ ♦ దినుటయెవత్సా. 30

టీ. వత్సా! వాకిటన్ = వాకిటయందు. ఆకలిగల యతిథిన్ = ఆకలిచేత పీడింపబడుచున్న యాచకుని, విడి = విడిచిపెట్టి, ఆపోశనంబు పట్టుట ఎల్లం = పురిసిడితో నీరుపుచ్చుకొనుటయును, చేకొని కల్లు ద్రావుటగాదే = చేతిలో కల్లు త్రాగినట్లగును, కుడుచుట = అన్నము తినుట, గోపలలము = గోమాంసము. దినుటయె = తినినట్లగును.

తా. బిడ్డా! ఆకలితోనున్న యాచకుని వాకిటిలో విడిచి తాను ఆపోశన పట్టినయెడల కల్లుత్రాగినట్లును, అన్నము తినుట గోమాంసము తినినట్లును అగును.

క. కనుట మనోవికలత, స్ప
ర్శనమున ధననాశనంబు ♦ సంభోగమునన్
దనరుం బాపము వేశ్యకుఁ
జనదే? ప్రత్యక్షరాక్ష ♦ సాకృతివత్సా. 31

టీ. వత్సా! (వేశ్యను) కనుటన్ = చూచుటవలన, మనోవికలత = మనస్సు చలించుటయును, స్పర్శనమునన్ = తాకుటవలన, ధననాశనంబు = డబ్బు పోవుటయును, సంభోగమునన్ = కూడుటవలన, పాపము = పాపమున్ను, తనరున్ = అతిశయించును, వేశ్యకున్ = ఆట్టివెలయాలికి, ప్రత్యక్షరాక్షసాకృతి = ఎదురుగా కనపడే రాక్షసియనుట, చనదే = తగదా, అనగా ఒప్పును.

తా. బిడ్డా! ప్రత్యక్షరాక్షసులగు వేశ్యలను జూచుటవలన మనస్సు చలించుటయును, ముట్టుకొనుటవలన ధనము నశించుటయును, సంభోగము వలన పాపమున్ను ముట్టుకొనును.

క. జడుని, బుత్తడిని, భేరిని,
చెడువనితను, జెడుహయమును ♦ జెఱకున్ దిలలన్
గడుమర్దన సేయఁగవలె
సడరన్ గుణవృద్ధికొఱకు ♦ నవనిన్ వత్సా. 32

టీ. వత్సా! జడుని = మందబుద్ధిగలవానిని, బుత్తడిని = బంగారమును, భేరిని = భేరీనిన్ని, చెడువనితను = చెడ్డస్త్రీనిన్ని, చెడుహయమును = చెడ్డగుఱ్ఱమునున్ను, చెఱకున్ = చెఱకునున్ను, తిలలన్ = నువ్వులనున్ను, అవనిన్ = భూమియందు, గుణవృద్ధికొఱకున్ = బాగు పడుటకొఱకు, కడున్ = ఎక్కువగా, మర్దన సేయఁగవలెన్ = మర్దించవలెను.

తా. బిడ్డా! మందబుద్ధిని, బంగారమును, భేరిని, చెడుస్త్రీని, చెడుగుఱ్ఱమును, చెఱకును, నువ్వులను, మర్దనచేసిన గుణము వృద్ధిపొందును.

క. ఇరువురు రాజులు, మఱి ము
వ్వురు బాపలు, శూద్రులునలు ♦ వురుఁగోమటులే
వురుఁ గలసిపోవుకార్యము
లురువడి దగ్ధంబుగాక ♦ యున్నే? వత్సా. 33

టీ. వత్సా! ఇరువురురాజులు = ఇద్దరురాజులు, మఱి = ఇంకను, ముఫ్వురుబాపలు = ముగ్గురుబ్రాహ్మణులు, శూద్రులునలుగురు = నలుగురు శూద్రులు, కోమటులేవురున్ = అయిదుగురు కోమట్లును, కలసిపోవు

కార్యములు = కూడివెళ్ళినపనులు, ఊరువడిన్ = వెంటనే, దగ్ధంబుగాక యున్నే = చెడకుండా యుండునా? అనగా చెడును.

తా. బిడ్డా! ఇద్దరు రాజులు, ముగ్గురు బ్రాహ్మణులు, నలుగురు శూద్రులు, ఐదుగురు కోమట్లు, కలసి యొకపనిమీద బోయిన చెడును.

క. వర్ధిల్లు నిశి శశివలనన్
వర్ధిలును దినంబుసూర్య • భగవానునిచే
వర్ధిలు ధర్మమున జగము
వర్ధిలు సుకుమారువలన • వంశమువత్సా. 34

టీ. వత్సా! నిశి = రాత్రి, శశివలనన్ = చంద్రునివల్ల, వర్ధిలున్ = వృద్ధిబొందును, దినంబు = పగలు, సూర్యభగవానునిచేన్ = సూర్యదేవుని వల్ల, వర్ధిలున్ = వృద్ధిబొందును, జగము = ప్రపంచము, ధర్మమునన్ = ధర్మముచేత, వర్ధిలున్ = వృద్ధిబొందును, వంశము = కులము, సుకుమారు వలనన్ = యోగ్యుడైన కుమారునివల్ల, వర్ధిలున్ = వృద్ధిబొందును.

తా. బిడ్డా! చంద్రుడు రాత్రినిన్ని, సూర్యుడుపగటినిన్ని, ధర్మము ప్రపంచమునున్ను, మంచికుమారుడు వంశమునున్ను ప్రకాశింపజేయుదురు.

క. ధనము గణింపఁగ దుఃఖము
గణియించిన దాచదుఃఖ కరమాపై లే
దని గాబడి వ్యయమగునని
వనట వొడముసట్టి ధనము • వంద్యమెవత్సా! 35

. వత్సా! ధనము = డబ్బు, గణియింపగన్ = సంపాదించుటకు, దుఃఖము = విచారము, గణించిన = సంపాదించిన సొమ్ము, బాచన్ =

కాపాడుటకు, దుఃఖకరము = మిక్కిలి దుఃఖము, అక్కై = ఇంకను, రాబడి = ఆదాయము, లేదని = రాలేదనిన్ని, వ్యయమగునని = ఖర్చు అగునని, వనటవొడముఁ = దుఃఖము కలుగును, అట్టిధనము = అట్టిదుఃఖ కరమైన డబ్బు, పంద్యమె = నిందింపడగినది.

తా. బిడ్డా ! ధనము గణించునప్పుడు దుఃఖము, సంపాదించిన ధనము కాపాడునప్పుడు దుఃఖము, ఇంకను ఆదాయము రాలేదనిన్ని, ఖర్చుఅయిన దనిన్ని దుఃఖము, కాబట్టి దుఃఖమును కలిగించు ధనమునునిందింపవలయును.

క. పశుపతియెగాని, లక్ష్మీ
పశుఁడైననుగాని, వనజ ♦ భవుఁడైననుగా
ని సుపర్వ వర్యులేనియు
నొసటంగల వ్రాతఁదుడువ ♦ నోల్లరువత్సా. 36

టీ. వత్సా ! పశుపతియెగాని = శివుడుగాని, లక్ష్మీ పశుఁడైనను గాని = విష్ణువుగాని, వనజభవుడైననుగాని = బ్రహ్మగాని, సుపర్వవర్యు లేనియుఁ = దేవతలుగాని, నొసటంగల వ్రాతను నుదుట వ్రాసిన వ్రాతను, తుడువనొల్లరు = చెరుపలేరు.

తా. బిడ్డా ! శివుడుగాని, విష్ణువుగాని, బ్రహ్మగాని, దేవతలుగాని, యెవ్వరైనను, నుదుటవ్రాసిన వ్రాత తుడుపలేరు.

క. వినుముత్సాహము, సాహస
మును, ధైర్యము, విక్రమంబు ♦ బుద్ధియుశక్తుల్
దనరు నరునందు దేవుం
డనయముఁ గలఁడనుచు వినిచి ♦ రార్యులువత్సా! 37

టీ. వత్సా ! వినుము = ఆలకించుము, ఉత్సాహము = సంతోషము, సాహసము = తెగువ, ధైర్యము = ధీరత్వము, విక్రమము = శౌర్యము, బుద్ధియు = తెలివి, శక్తుల్ = బలమున్ను, ఇవి, తనరు = కలిగినట్టి, ఎరు సందుక్ = మనుష్యునియందు, అనయంబుక్ = ఎల్లప్పుడు, దేవుండు = దేవుడు, కలడనుగున్ = ఉండెనని, ఆర్యులు = పెద్దలు, వినిచిరి = చెప్పిరి.

తా. బిడ్డా ! ఉత్సాహము, సాహసము, ధైర్యము, పరాక్రమము, బుద్ధి, శక్తి యీ ఆరుగుణములు గలవానియందు దేవుడు గలడని పెద్దలు చెప్పిరి.

క. సంతుష్టిలేని బాపఁడు,
సంతుష్టిం బొందునృపతి ♦ జగమున లజ్జా
క్రాంతయగు వేశ్య, సిగ్గనొ
కింతయులేని కులనారి ♦ కీడ్వడువత్సా. 38

టీ. వత్సా ! జగమునక్ = భూమియందు, సంతుష్టిలేని = పడు- సంతోషములేని బ్రాహ్మణుడు, సంతుష్టింబొందు నృపతి = సంతోషము గలరాజు, లజ్జాక్రాంతయగు వేశ్య = సిగ్గుగలవేశ్య. సిగు నొ కింతయులేని - కొంచెమైనను సిగ్గులేని, కులనారి = కులస్త్రీ, కీడ్వడుక్ = కీడును బొందుదురు.

తా. బిడ్డా ! సంతుష్టిలేని బ్రాహ్మణుడు, సంతుష్టిగలరాజు, సిగ్గు గలవేశ్య, సిగ్గులేనికులస్త్రీ, వీరు చెడిపోవుదురు.

క. శిలమీఁది గంధమలఁదకు
జలమునఁగల నీడగనకు ♦ సాపడకేహ్యం
బొలయు బిడాలోచ్ఛిష్టము
తొలగున్ జుమి లక్ష్మివేల్పు ♦ దొరకున్ వత్సా. 39

టీ. శిలమీఁదిగంధముఁ = రాతిమీఁది గంధమును, అలఁదకు = పూసి కొనవద్దు, జలమునన్ = నీటియందు, కలనీడను = ఉన్ననీడను, కనకు = చూచుకొనవద్దు, ఏహ్యంబొలయు = అసహ్యమును కలుగఁజేయు, బిడాలోచ్ఛిష్టముఁ = పిల్లి యెంగిలిచేసినదానిని, సాపడకు = తినవద్దు (అట్లు చేసిన) లక్ష్మి = ఐశ్వర్యము, వేల్పువాఁగకున్ = దేవేంద్రునకైనను, తొలఁగుఁజుమీ = సడలించిపోవునుసుమీ.

తా. బిడ్డా! రాతిమీఁది గంధము పూసికొన్నను, నీటిలో నీడ చూచి న్నను, పిల్లి యెంగిలిచేసినదానిని తిన్నను, దేవేంద్రునకైనను ఐశ్వర్యము పోవును.

క. తొలఁగుఁ గృషివలనఁ గ్షామము
తొలఁగు జపంబునను నఘంబు ♦ తొలఁగును గలహం
బిల మౌనమ్మున, జాగ్రత
వలనన్ దొలఁగును భయంబ ♦ నన్యము తాన్నా. 40

టీ. పుత్రా! అనన్యము = నిశ్చయముగా, కృషివలనన్ = వ్యవసాయమువలన, క్షామము = కఱవు, తొలఁగున్ = పోవును, జపంబునన్ = జపముచేయుటవలన, అఘంబు = పాపము, తొలఁగున్ = పోవును, మౌనమ్మునన్ = మాటాడకుండుటవలన, కలహంబు = జగడము, ఇలన్ = భూమియందు, తొలఁగున్ = పోవును, జాగ్రతవలనన్ = జాగ్రత్తవలన, భయంబు = భయము, తొలఁగును = పోవును.

తా. బిడ్డా! కృషివలన కఱవు, జపము చేయుటవలన పాపము, మౌనమువలన కలహము, జాగ్రత్తవలన భయమును పోవును.

క. జగడాలమారి, చోరిణి,
వగలాఁడి, పరాయకూఁత ♦ పతికిన్నని ము

న్నుఁగఁ దిని తెగఁ దిరుగుసతిన్
బగఁబిల్లల తల్లియైన • వదలుము వత్సా. 41

టీ. వత్సా! జగడాలమారి = జగడమాడు స్వభావముగలదియు చోరిణి — దొంగతనము గలదియు, వగలాడి = పరిహాసముగా మాట్లాడు నదియు, పరానుకూల = యితరుల కనుకూలమైనదియు, పతికన్నను మున్నుఁగదిని = మగనికంటె ముందుగాతిని, తెగదిరుగుసతిన్ = నిర్భయముగా సంచరించు భార్యను, వగన్ = శత్రుత్వమువహించి, పిల్లలతల్లియైనన్ = ఎక్కువమంది బిడ్డలను కన్నదైనను, వదలుము = విడిచిపెట్టుము.

తా. బిడ్డా! జగడమాడు స్వభావముగలదియు, దొంగతనము గలదియు, పరిహాసముగా మాట్లాడునదియు, ఇతరులకనుకూలమైనదియు, మగనికంటె ముందుగా తినునట్టిదియు, తరచు పొరుగిండ్లకు పోవుచుండునదియు, అగుభార్యను, పిల్లలతల్లియైనను విడిచిపెట్టవలెను.

క. శకటమున కైదు, నశ్వము
నకుఁబది దంతావళమ్ము • నకు వెయిమూరల్
బ్రకటముగ దవ్వుఁజనవలె
నికఖలునకుఁ జాలదూర • మేగుము వత్సా. 42

టీ. వత్సా! శకటమునకున్ = బండికి, ఐదు = అయిదును, అశ్వమునకున్ = గుఱ్ఱమునకు, పది = పదియును, దంతావళమ్మునకున్ = ఏనుగునకు, వెయిమూరల్ = వేయిమూరలును, ప్రకటముగన్ = ప్రసిద్ధముగా, దవ్వుజనవలెన్ = దూరముగా నడువవలెను. ఇకన్ = అటుతరువాత, ఖలునకున్ = దుర్మార్గునకు, చాలదూరము = విస్తారదూరమును, ఏగుము = నడువుము.

తా. బిడ్డా! బండికి ఐదుమూరలు దూరముగాను, గుఱ్ఱమునకు పది మూరలు దూరముగాను, ఏనుగునకు వేయిమూరలు దూరముగాను, దుర్మార్గునకు చాలాదూరముగాను తొలగవలయును.

క. విసమగు భోజనమరుగమి
నిసమగు నలవాటులేమి ♦ విద్దియలెల్లన్
విసమగుఁ బేదకు గోష్టియు
విసమగు ముదుసలికి వయసు ♦ పెండ్లము వత్సా. 43

టీ. వత్సా! భోజనము = తిండి, అరుగమి = జీర్ణింపనప్పుడు, విసమగున్ = విసమగును, అలవాటులేమి = అభ్యాసము లేకపోవుటచేత, విద్దియలెల్లన్ = విద్యలన్నియు, విసమగున్ = విసమగును, పేదకున్ = దరిద్రునకు, గోష్టియు = సల్లాపము, విసమగున్ = విసమగును, ముదుసలికిన్ = ముసలివానికి, వయసు పెండ్లము = పడుచు పెండ్లము, విసమగున్ = విసమగును.

తా. బిడ్డా! జీర్ణముకానప్పుడు భోజనమును, అభ్యాసము లేనప్పుడు విద్యలును, దరిద్రునకు గోష్ఠియు, ముసలివానికి పడుచు పెండ్లమును విసమగును.

క. రోసెలఁది, యాచకుండును,
భూవరు,డల్లుండును పేర్మి ♦ బుడుతండును నీ
యేవ్వరుఁ గలిమియు లేమియు
భావింపక తెమ్మటందురు ♦ వసుధన్ వత్సా. 44

టీ. వత్సా! వసుధన్ = భూమియందు, రోసలది - వేశ్య, యాచకుండును = బిచ్చగాడును, భూవరుడు - రాజు, అల్లుండు - అల్లుడును, పేర్మిబుడుతండును - ప్రేమగల పిల్లవాడును, ఈయేవ్వరు = ఈ

అయిదుగురు, కలిమియందు = సంపద, లేమియందు = పేదరికము, భావింపక = తలపక, తెమ్మటండ్రు = ఇవ్వుమని కోరుదురు.

తా. బిడ్డా! వేశ్య, యాచకుడు, రాజు, అల్లుడు, పిల్లవాడు, ఈ అయిదుగురు తమకు బెట్టుమనియే కోరుదురుగాని, కలిమి లేములను పాటించరు.

క. క్షితిపతి పాపములఁ బురో
హితుఁడు, జనాఘంబులొగి మ • హీశ్వరుఁడందున్
సతిపాపముఁ బతి, ఛాత్రుని
పతితంబులు దేశికుండు • వడయును వత్సా. 45

టీ. వత్సా! క్షితిపతి = రాజుయొక్క, పాపములన్ = పాపములను, పురోహితుండు = పురోహితుడును, జన = జనులయొక్క, అఘంబులు = పాపములు, ఒగిన్ = వరుసగా, మహీశ్వరుడు = రాజు, అందున్ = పొందును, సతిపాపము = భార్యయొక్క పాపము, పతి = మగడు, ఛాత్రుని = శిష్యునియొక్క, పతితంబులు = పాపములు, దేశికుండు = గురువు, వడయున్ = పొందుదురు.

తా. బిడ్డా! రాజుపాపము పురోహితుడును, జనులపాపము రాజును, భార్యపాపము భర్తయును, శిష్యునిపాపము గురువున్నూ పొందుదురు.

క. స్వరమేరూపము కోయిల
కరయఁ గురూపునకు రూప • మగువిద్య, మునీ
శ్వరులకుఁ దాలిమి రూపము
తరుణికి రూపంబు గుణము • తథ్యము వత్సా. 46

టీ. వత్సా ! కోయిలకున్ = కోయిలకు, స్వరమే = కంఠధ్వనియే, రూపము = అందము, అరయన్ = ఆలోచించగా, కురూపులకున్ = ఆకార విహీనులకు, విద్య = విద్యయే, రూపము = అందము, మునీశ్వరులకున్ = తపస్సు చేసికొనువానికి, తాలిమి = ఓర్పు, రూపము = అందము, తరుణికిన్ = స్త్రీకి, గుణము = పాతివ్రత్యమే, రూపము = అందము, తథ్యము = యథార్థము.

తా. బిడ్డా ! కోకిలకు స్వరమే రూపము, రూపహీనులకు విద్యయే రూపము, తపస్సు చేసికొనువారికి ఓర్పే రూపము, స్త్రీలకు పాతివ్రత్యమే రూపము.

క. శరనిధిఁ గురిసిన వానయు
ధరణిన్ ధనవంతునకును • దానంబిడుటల్
నిరుపేద జవ్వనము, నో
గిరమిడ సాపడినవాని • కిన్ వ్యర్థ వత్సా. 47

వత్సా ! శరనిధిన్ = సముద్రములో, కురిసినవానయు = కురిసినట్టి వాన, ధరణిన్ = భూమియందు, ధనవంతునకున్ = డబ్బుగలవానికి, దానంబిడుటల్ = ధర్మము చేయుటయు, నిరుపేద = నిరుద్రునియొక్క జవ్వనము = యౌవనము, సాపడినవానికిన్ = అన్నము తినినవానికిన్, ఓగిరమిడన్ = అన్నము పెట్టుటయును, వ్యర్థ = వ్యర్థము.

తా. బిడ్డా ! సముద్రములో కురిసినవాన, ధనవంతునకిచ్చినదానము, దరిద్రునియొక్క యౌవనము, కడుపునిండినవానికి పెట్టిన అన్నము, ఇవి వ్యర్థములు.

క. విడువఁగవలె లజ్జను సా
పడునెడఁ బాడునెడఁ బోరి • వ్యవహారమునన్

దోడరునెడ, నాట్యమొనరుచు
నెడలన్ వాయించునెడల ♦ నిలలో వత్సా. 48

టీ. వత్సా ! ఇలలోన్ = భూమియందు, సాపడు నెడన్ — భోజనము చేయునపుడు, పాడునెడన్ — సంగీతము పాడునప్పుడును, పోరన్ = యుద్ధము చేయునపుడును, వ్యవహారమునన్ = వ్యవహారము చేయునపుడును, నాట్యమొనరుచు నెడలన్ = ఆడునప్పుడును, వాయించు నెడలన్ = వాయించునపుడును, లజ్జను = సిగ్గును, విడువగవలెన్ = విడిచిపెట్టవలెను.

తా. బిడ్డా ! భోజనము చేయునపుడును, సంగీతము పాడునపుడును, యుద్ధము చేయునపుడును, వ్యవహారము చేయునపుడును, ఆడునపుడును, వాయించునపుడును, సిగ్గును విడువవలెను.

క. మిన్నే బల మండజముల
కెన్నంజేపలకు నుదక ♦ మేబల మిలలో
మన్నీని బల మబలులకుఁ
బన్నుగ నర్భకుల కేడ్పు ♦ బలమగు వత్సా. 49

టీ. వత్సా ! అండజములకున్ = పక్షులకు, మిన్నే = ఆకాశమే, బలము = బలము, చేపలకున్ = చేపలకు, ఎన్నన్ = విచారింపగా, ఉదకమే = నీరే, బలము = బలము, ఇలలోన్ = భూమియందు, అబలులకున్ బలము లేనివారికి, మన్నీని = రాజుయొక్క, బలము = బలము, పన్నుగన్ = ఒప్పునట్లుగా, అర్భకులకున్ = పిల్లలకు, ఏడ్పు - ఏడ్పుటయే, బలము = బలము.

తా. బిడ్డా ! పక్షులకు ఆకాశము, చేపలకు నీరు, బలములేనివారికి రాజు, పసిపిల్లలకు ఏడ్పు, బలము.

క. ఒడయుండు లేనికార్యము,
పడఁతులకలను, దుర్మతులకుఁ ♦ బాల్పడు పనులున్
బుడుతలకున్ బెక్కురకున్
వడివిడు కర్జములు చెడు న ♦ వశ్యము వత్సా. 50

టీ. వత్సా! ఒడయుండు = యజమాని, లేనికార్యము — లేనటువంటిపని, పడఁతులకును — స్త్రీలకున్ను, దుర్మతులకున్ — పిచ్చివారికిన్ని, పాల్పడు = నియోగింపబడిన, పనులున్ — పనులున్ను, బుడుతలకున్ — పిల్లవాండ్లకును, పెక్కురకున్ చాలమందికిని, వడిన్ — శీఘ్రముగ, పడు — పెట్టబడు, కర్జములు = పనులు, అవశ్యము = నిశ్చయముగా, చెడున్ = చెడిపోవును.

తా. బిడ్డా! యజమానిలేని కార్యము, స్త్రీలకు పెత్తనమిచ్చిన కార్యము, పిచ్చివారికిచ్చిన కార్యము, పిల్లలకు చేర్పరచిన కార్యము, చాలమంది యధికులు చేసేకార్యము, తప్పక చెడిపోవును.

క. జవ్వన మర్థము నరులకు
జవ్వనులకు జవ్వనంబు ♦ సౌభాగ్యంబౌ
జవ్వనము విద్యబుధులకు
జవ్వనమగు తరులకును వ ♦ సంతము వత్సా. 51

టీ. వత్సా! నరులకున్ — పురుషులకు, జవ్వనము యౌవనము, అర్థము - ధనము, జవ్వనులకున్ .. స్త్రీలకు, జవ్వనము యౌవనము సౌభాగ్యము సుభగత్వము (సుమంగళీత్వము), బుధులకున్ — పండితులకు, విద్య = చదువు, జవ్వనము — యౌవనము, తరులకున్ — చెట్లకు, వసంతము వసంతకాలము, జవ్వనము = యౌవనము, అగున్ — అగును.

తా. బిడ్డా ! పురుషులకు ధనమున్నూ, స్త్రీలకు సౌభాగ్యమున్నూ, పండితులకు చదువున్నూ, చెట్లకు వసంతకాలమున్నూ యౌవనము.

క. లలనకు వేఱు బరుండుట
చెలికానికిఁ బలుకకుంట ♦ క్షితి దాసునకున్
దలగొరుగుట దొంగకు వధ
సలుపుట దండనములంద్రు ♦ సరసులు వత్సా. 52

టీ. వత్సా ! లలనకున్ = భార్యకు, వేఱుబరుండుట = వేఱుగా పరుండుటయు, చెలికానికిన్ = స్నేహితునకు, బలుకకుంట = మాటలాడకుండుట, క్షితిన్ = భూమియందు, దాసునకున్ = సేవకునకు, తలగొఱుగుట = తలగొరిగించుట, దొంగకున్ = దొంగకు, వధసలుపుట = హింస చేయుట, (ఇవి) సరసులు = బుద్ధిమంతులు, దండనములు = శిక్షలు, (అని) అంద్రు = చెప్పుదురు.

తా. బిడ్డా ! భార్యకు వేఱుగాపరుండుట, స్నేహితునకు మాటలాడకుండుట, దాసునకు తలగొరిగించుట, దొంగకు హింససేయుట, దండనములని పెద్దలు చెప్పుదురు.

క. విను మప్పుల పాల్జేసిన
జనకుండును, వ్యభిచరించు ♦ జననియు, ఖలుఁడౌ
తనయుండు, కుసితయగు సతి
విను శత్రువులండ్రు నీతి ♦ విదు లో వత్సా. 53

టీ. వత్సా ! వినుము = ఆలకించుము, అప్పులపాల్జేసిన = అప్పులను పప్పగించిన, జనకుండును = తండ్రియును, వ్యభిచరించు = దుర్నడతతో తిరుగు, జననియున్ = తల్లియును, ఖలుడౌ = మూర్ఖుడగు, తనయుండున్ =

కొడుకును, కుపితయగు = కోపముగల, సతి = భార్యయును, శత్రువులు = పగవారని, నీతివిదులు = పండితులు (పెద్దలు) అంద్రు = అందురు.

తా. బిడ్డా ! అప్పులపాల్జేసిన తండ్రియు, చెడునడవడిగల తల్లియు, మూర్ఖుడగు కుమారుడును, కోపముగల భార్యయును శత్రువులని పెద్దలు చెప్పుదురు.

క. జనకుఁడు బాల్యంబున జ
వ్వనమున నాథుండు, ముదిమి • వచ్చిన తనయుల్
గని పోషింతురు గావున
వనితలకు స్వతంత్రమీయ • వలవదు వత్సా. 54

టీ. వత్సా ! బాల్యంబునన్ = చిన్నతనమునందు, జనకుడు = తండ్రియును, జవ్వనమునన్ = యౌవనమందు, నాథుండు = భర్తయును, ముదిమివచ్చినన్ = ముసలితనమునందు, తనయుల్ = కుమాళ్ళును, కని = చూచి, పోషింతురు = పోషించెదరు, కావునన్ = కాబట్టి, వనితలకున్ = స్త్రీలకు, స్వతంత్రము = స్వేచ్ఛ, ఈయవలదు = ఇవ్వరాదు.

తా. బిడ్డా ! స్త్రీలను బాల్యమునందు తండ్రియు, యుక్తవయస్సునందు భర్తయు, ముసలితనమున కుమాళ్ళును పోషించుచుందురు. కాబట్టి స్త్రీలకు స్వతంత్రమివ్వరాదు.

క. జననాథుని, వృద్ధుని, గురు,
సనలుం, జ్వాలాలి, దేవు • నర్భకుని, గృహం
బును, బుణ్యక్షేత్రమ్మును
గనఁ జనసగు ఫలసహితము • గా నిల వత్సా. 55

టీ. వత్సా! ఇలన్ = భూమియందు, జననాథునిన్ = రాజును, వృద్ధునిన్ = ముసలివానిని, గురున్ = గురువును, అనలున్ = అగ్నిహోత్రుని, చూలాలిన్ గర్భవతిని, దేవున్ = దేవుని, అర్భకునిన్ = బాలకుని, గృహంబును = తనయిల్లును, పుణ్యక్షేత్రమును = పుణ్యక్షేత్రమును, కనన్ = చూచుటకు, ఫలసహితముగాన్ = పండ్లు మొదలగునవి పట్టుకొని, చనఁగున్ = వెళ్ళవలెను.

తా. ఓ వత్సా! రాజును, ముసలివానిని, గురువుగారిని, అగ్నిహోత్రుని, గర్భవతిని, దేవుని, బాలకుని, స్వగృహమును, పుణ్యక్షేత్రమును, చూచుటకు వెళ్ళునపుడు పండ్లుపట్టుకొని వెళ్ళవలెను. (అనగా) వట్టిచేతులతో వెళ్ళరాదు.

క. మధురపదార్థంబునఁ గని
యధికృతి, చేదున నశింప ♦ నగు శ్లేష్మం బా
విధిసామంబునఁ గోపము
నదయుని శాంతంబుఁగను దు ♦ రాత్ముఁడు వత్సా. 56

టీ. వత్సా! శ్లేష్మము = కఫము, మధుర - తియ్యనయిన, పదార్థంబునన్ = వస్తువుచేత, అధికృతిని = ఎక్కువగుటను, కని = పొంది, చేదునన్ = చేదుగల వస్తువుచేత, నశింపఁగున్ = తగ్గిపోవును, ఆవిధిన్ = ఆప్రకారముగానే, దురాత్ముఁడు = చెడ్డమనస్సుగలవాఁడు, సామంబునన్ = మంచిమాటలచే, కోపమున్ = కోపమును, అదయుతిన్ = కఠినపుమాటల చేత, శాంతంబున్, నెమ్మదిని, కనున్ = పొందును.

తా. ఓ వత్సా! శ్లేష్మము తీపివస్తువులచే వృద్ధిబొంది చేదువస్తువులచే తగ్గునట్లు దుష్టుఁడు మంచిమాటలచే కోపించి చెడ్డమాటలచే శాంతము పొందును,

క. విద్దియ నేర్పినవాఁడును, వి
పద్దశఁ గాపాడువాఁడు ♦ వడుగొనరుచు వా
డిద్ధరణి నన్నదాతయు
దద్దయుఁ దనుఁ గన్నవాఁడు తండ్రులు వత్సా. 57

టీ. వత్సా ! విద్దియ నేర్పినవాడున్ = చదువు చెప్పినవాడును, విపద్దశన్ = కష్టకాలమందు, కాపాడు వాడున్ = రక్షించినవాడును, వడుగు = ఉపనయనము, ఒనరుచువాడున్ = చేసినవాడును, ఇద్ధరణిన్ = ఈ భూమియందు, అన్నదాతయున్ = అన్నము పెట్టినవాడును, తద్దయున్ = ఇంకను, తనున్ = తనను, కన్నవాడున్ = కనినవాడును, తండ్రులు = తండ్రులు.

తా. బిడ్డా ! చదువు చెప్పినవాడును, కష్టకాలమందు కాపాడిన వాడును, ఉపనయనము చేసినవాడును, అన్నము పెట్టినవాడును తన్ను కన్నవాడును యీ అయిదుగురు తండ్రులు.

క. గురుసతియు, నన్నభార్యయు
ధరణీశు నిల్లాలు, మఱియుఁ ♦ దనుఁ గన్నదియున్
తరుణీమాతయు నేవురు
నరయఁగఁ దల్లులనిపల్కి ♦ రార్యులు వత్సా. 58

టీ. వత్సా ! గురుసతియున్ = గురువుగారి భార్యయును, అన్న భార్యయున్ = అన్నగారి పెండ్లామును, ధరణీశు నిల్లాలున్ = రాజుగారి భార్యయును, మఱియున్ = ఇంకను, తనుగన్నదియున్ = తనను కన్నదియును, తరుణీమాతయున్ = భార్యయొక్క తల్లియును (అత్తగారును) అరయఁగన్ = విచారించగా, ఏవురున్ = ఈ అయిదుగురును, తల్లులని = తల్లులని, ఆర్యులు = పెద్దలు, పల్కిరి = చెప్పిరి.

తా. బిడ్డా! గురుభార్యయును, అన్నభార్యయును, రాజుభార్యయును, కన్నతల్లియును, అత్తగారును, ఈ అయిదుగురును తల్లులని పెద్దలు చెప్పిరి.

క. చతురతయున్ దాతృత్వము
ధృతియున్ సమయజ్ఞతయును • నిలసాజములై
జతఁగూడంగావలె నభి
రతినేర్వఁగఁ బాటుపడిన • రావో వత్సా. 59

టీ. వత్సా! చతురతయున్ = నేర్పుగా మాట్లాడుటయును, దాతృత్వమున్ = దానమిచ్చుటయును, ధృతియున్ = ధైర్యము గలిగియుండుటయును, సమయజ్ఞతయును = సమయము మెఱుగుటయును, ఇలన్ = భూమియందు, సాజములై = తనతోకూడ బుట్టినవై, జతగూడంగా = కలసి, వెంటనంటి రావలెను (కాని) అభిరతిన్ = ఆసక్తితో, నేర్వగన్ = నేర్చుకొనుటకు, పాటుపడినన్ = కష్టించినను, రావు = వచ్చినవి కావు.

తా. బిడ్డా! నేర్పుగా మాట్లాడుట, దానమిచ్చుట, ధైర్యము గలిగియుండుట, సమయము మెఱుగుట, అను యీ గుణములు పుట్టుకతో రావలెనే గాని, నేర్చుకొందమన్ననూ రావు.

క. పుట్టుకతోడనె రావలె
నెట్టనొ గానము కవిత్వ • మిల హాస్యంబున్
గిట్టితనము ధర్మజ్ఞత
యిట్టుండఁగ నభ్యసింప • వలె నన వత్సా. 60

టీ. వత్సా! గానమున్ = సంగీతమును, కవిత్వమున్ = కవిత్వమును, ఇలన్ = భూమియందు, హాస్యమున్ = హాస్యమును, గట్టితనమున్ =

శూరత్వమును, ధర్మజ్ఞత = దాతృత్వమును, పుట్టుకతోడనే = తనతోకూడ పుట్టినపిమ్మట, ఎట్టినో = ఏవిధముగానో, రావలెను = రావలెను. (కాని) అభ్యసింపవలెననన్ = నేర్చుకొందమన్నను, పుట్టిం పవు = రావు.

తా. ఓ న్నా! సంగీతము, కవిత్వము, హాస్యము, శూరత్వము, దాతృత్వము, అను ఎవి పుట్టువుతోకూడ రావలసినవే కాని నేర్చుకొందమన్నను పుట్టవు.

క. కుమతియగు సతీసంగతి,
యమరి న్నమ్మించి గొంతు ♦ లణచెడి మిత్రి
త్వము, గర్వితుదాస్యము, స
ర్పములు గలుగు నింటవసతి ♦ మరణము వత్సా. 61

టీ. వత్సా! కుమతియగు = దుష్టబుద్ధిగల, సతీసంగతి = భార్యా సాంగత్యమును, అమరిన్ = ఒప్పునట్లుగా, నమ్మించి = నమ్మకము కలుగ జేసి, గొంతులణచెడి = గొంతుకోయు, మిత్రత్వమున్ = స్నేహమును, గర్వితు = గర్వము గలవానియొక్క, దాస్యమున్ = సేవయున్నూ, సర్పములు = పాములు, కలుగునింటన్ = వున్నయింటిలో, వసతి = నివసిం చుటయును, మరణము = చావును కలిగించును.

తా. ఓ న్నా! దుర్మార్గురాలగు భార్యతో సాంగత్యమును, గర్వము గల వానిసేవయును, నమ్మించి గొంతులుకోయు స్నేహమును, పాము లున్న యింటిలో కాపురము సేయుటయును, తప్పక మరణమును కలిగించును.

క. తనయింటను యవగుణుమును
తనపురమునను యధికారి ♦ తనదగు దేశ

మ్మునసే జనపతి, పండితు

డనయము నెల్లెడలఁ బూజ్యు ♦ లగుదురు వత్సా. 62

టీ. వత్సా ! అపగుణుడు = మూర్ఖుడు, తనయింటనె _ తనయింటి యందె, అధికారి = అధికారము గలవాడు (ఉద్యోగి) తనపురి యందె తనపట్టణమందె, జనపతి = రాజు, తన దేశమ్మునసె _ తనదేశమందె, పండితుడు = విద్వాంసుడు, అనయముఁ = ఎల్లప్పుడును, ఎల్లెడలఁ = అన్నిచోట్లయందును. పూజ్యులగుదురు = గౌరవింపబడుదురు.

తా. బిడ్డా ! మూర్ఖుడు తనయింటియందును. అధికారి తనపట్టణమందును, రాజు తనదేశమందును, విద్వాంసుడు ఎల్లచోట్లను గౌరవింపబడు చుండును.

క. అతిభుక్తము, నిష్ఠురతయు,

నుదయాస్తమయముల నిదుర ♦ నొగిమాసిన వ

ల్వధరించుట, పలు, దోమమి

మధువైరికి నేని లచ్చి ♦ మలపును వత్సా. 63

టీ. వత్సా ! అతిభుక్తముఁ = ఎక్కువగా తినుటయును, నిష్ఠురతయుఁ = కఠినముగా మాట్లాడుటయును, ఉదయాస్తమయములఁ = ఉదయకాలమందును సాయంకాలమందును, నిదుర = నిద్రించుటయును, ఒగిఁ = మరియు, మాసినవల్వ = మాసినబట్ట, ధరించుట = కట్టుట, పలుదోమమి = పళ్ళుతోముకొనకుండా యుండుట, (ఇవి) మధువైరికి నేనిఁ = విష్ణువంటి వానికైనను, లచ్చిఁ = ఐశ్వర్యమును, మలపును పోగొట్టును.

తా. బిడ్డా ! మితిమీరి తినుటయు, కఠినముగామాట్లాడుటయు, ఉదయసాయంకాలములయందు నిద్రించుటయు, మాసినబట్ట కట్టుటయు, పళ్ళుతోముకొనకుండా యుండుటయు, అను నివి విష్ణువంటి వానికైనను ఐశ్వర్యమును పోగొట్టును.

క. జలరుహదళ నిభవక్త్రము
లలిఁజందన శీతలంబు ♦ లగుభాషణముల్
బలువినయముఁ గర్తరకుం
దులయగు హృదయముఁగలాఁడు♦ధూర్తుడు వత్సా. 64

టీ. వత్సా! జలరుహదళ = తామరరేకుతో, ఇభ = సమానమైన వక్త్రమున్ = ముఖమున్న్నూ, లలిన్ = వికాసముగా, చందన శీతలంబులు = మంచిగంధముతో సమానమైన చల్లనివి, అగు = అయినట్టి, భాషణముల్ = మాటలున్నూ బలువినయముల్ = అతివినయమున్నూ, కర్తరకున్ = కత్తెరతో, తులయగు = సమానమగు, హృదయమున్ = మనస్సును, కలాడు = కలిగినవాడు, ధూర్తుడు = మోసగాడు,

తా. బిడ్డా! తామరరేకుతో సమానమగు ముఖము, మంచిగంధము వలె చల్లనగు మాటలు, మిక్కిలి నమ్రతయు, కత్తెరతో సమానమగు మనస్సును, గలవాడు మోసగాడని తెలిసికొనుము.

క. పతిహీన సతీయౌవన
వితతంబును, దల్లిలేని ♦ పిల్లల బ్రతుకున్
క్షితిఁ బులుసు లేనిభోజన
మతిశాంతము లేని తపము ♦ నగు వృథ వత్సా. 65

టీ. వత్సా! పతిలేని = పెనిమిటిలేని, సతి = భార్యయొక్క, యౌవన = జవ్వనముయొక్క, వితతంబును = అతిశయమును, తల్లిలేని = తల్లిలేనట్టి, పిల్లల = బిడ్డలయొక్క, బ్రతుకున్ = జీవితమును, క్షితిన్ = భూమియందు, పులుసులేని = పులుసులేనట్టి, భోజనమున్ = తిండియును, అతి = మిక్కిలి, శాంతమున్ = ఓర్పును, లేని = లేనట్టి, తపమున్ = తపస్సును, వృథ = వ్యర్థము, అగున్ = అగును.

తా. బిడ్డా! పెనిమిటిలేని స్త్రీయొక్క యౌవనాతిశయమును, తల్లిచావు పిల్లలబ్రతుకులున్నూ, పులుసులేని భోజనమున్నూ, శాంతములేని విద్యన్నున్నూ, వ్యర్థములని తెలిసికొనుము.

క. మితభోజనము, ధరిత్రీ
పతిమన్నన, బాలురాడు ♦ పలుకులును౯ పతి
వ్రతయగు కులసతి కూటమి
యతిముద మమృతోపమాన ♦ మగునో వత్సా. 66

టీ. వత్సా! మితభోజనము = మితముగా తినుట, ధరిత్రీపతి = రాజుయొక్క, మన్నన = గౌరవము, బాలురు = పిల్లలు, ఆడు = మాట్లాడు, పలుకులు = మాటలు, పతివ్రతయగు = మంచిగుణములుగల, కులసతి = కులపత్నియొక్క, కూటము = సంగమము, అతి = మిక్కిలి, ముదము = సంతోషకరమైనది, అమృతోపమానము = అమృతముతో సమానమయినవి, అగును = అగును.

తా. బిడ్డా! మితముగా భుజించుట, రాజుల గౌరవము, బాలుర పలుకులు, మంచిగుణములుగల భార్యతో కూడిక, ఇవి అమృతముతో సమానములగును.

క. ఇల నష్టకష్టములు, ఋణ
ములమున్గుట భుక్తశేషమును ♦ మెసవుట, శ్రీ౯
దొలఁగుట, ముదిమియు, రోగము,
నలజారుఁడు, చోరుఁడగుట ♦ యాచన వత్సా, 67

టీ. వత్సా! ఋణముల మున్గుట = అప్పులపాలగుట, భుక్తశేషమును = ఎంగిలిఅన్నమును, మెసవుట = తినుట, శ్రీదొలగుట = దరిద్రు

డగుట, ముదిమియు = ముసలితనమువచ్చుట, రోగము = రోగముగలవాడ గుట, జారుడు=వ్యభిచారియగుట, చోరుడగుట=దొంగయగుట, యాచన = యాచించువాడగుట, (ఇవి) ఇలన్ = భూమియందు, అష్టకష్టములు = ఎనిమిది కష్టములు.

తా. బిడ్డా ! అప్పులపాలగుట, ఎంగిలి అన్నము తినుట, దరిద్రుడగుట, ముసలితనము, రోగముపచ్చుట, జారుడు, దొంగవాడు, యాచకుడు అగుట యీయెనిమిది అష్టకష్టములు,

క. ఇల నష్టభోగములు, కొడు
కులు, దాసీజనము, బంధు ♦ గులు, వాహనముల్
వలసిన నగలున్ సేవకు
లలరుట, ధన ధాన్య వృద్ధి ♦ నందుట వత్సా.   68

టీ. వత్సా ! కొడుకులు = కుమారులును, దాసీజనము = పరిచారిక లును, బంధుగులు = చుట్టములును, వాహనముల్ = వాహనములును, వలసిననగలున్ = కావలసినట్టి నగలును, సేవకులు = నౌకరులు, అలరుట= ఎమకూడియుండుట, ధన = ధనముయొక్కయు, ధాన్య = ధాన్యము యొక్కయు, వృద్ధి = ఎక్కువను, అందుట = పొందుట, ఇలన్ = భూమియందు, అష్టభోగములు = ఎనిమిది ఐశ్వర్యములు.

తా. బిడ్డా ! కొడుకులను, పరిచారికలను, చుట్టములను, వాహనము లను, నగలను, నౌకర్లను, ధనవృద్ధియు, ధాన్యవృద్ధియు కలిగియుండుటయే అష్టభోగములు.

క. అమితముగ భూప్రదక్షిణ
లు మహా కాశ్యాది నగరి ♦ లున్ సేవన్నా

సములుంజేసినఁ గల పు
ణ్యముసందెదు మాతృవంద నమునన్ వత్సా. 69

టీ. - వత్సా ! అమితముగన్ = ఎక్కువగా, భూప్రదక్షిణలు భూమిక ప్రదక్షిణలు చేయుటవల్లను, మహాకాశ్యాది యాత్రలున్ = మహా కాశి మొదలగు పుణ్యక్షేత్రములు సేవించుటవల్లను, సేతుస్నానములు జేఁ న్ = సేతువులో స్నానముచేసినందువల్లను, కలపుణ్యము, = కలిగెడు పుణ్యమును మాతృవందనమునన్ = తల్లికి నమస్కరించినందువల్ల, అందెదవు పొందెదవు.

తా. వత్సా ! అనేకమార్లు భూప్రదక్షిణ చేయుటవల్లను, కాశి మొదలయిన మహాపుణ్యక్షేత్రములు సేవించుటవల్లను, సేతువులో స్నానము చేసినందువల్లను, కలిగెడు పుణ్యము, తల్లికి భక్తితో నమస్కరించినందువల్ల పొందెదవు.

క. కొఱగావు ఖలునిసేవయు
చిఱుతల చెల్మియు, వివాద • చేడెల తోడన్
ధరణి నకారణహాసము,
నరయని సంస్కృతమును, ఖర•యానము వత్సా. 70

టీ. - వత్సా ! ఖలునిసేవయు = దుర్మార్గుని కొలువును, చిఱుతల బాలురతో, చెలిమియు = స్నేహమును, చేడెలతోడన్ - స్త్రీలతో, వివాద = పోట్లాడుటయును, ధరణిన్ = భూమియందు, అకారణ - కారణములేకుండా, హాసమును - నవ్వుటయును, సంస్కృతమున్ - సంస్కృత భాషను, అరయుము - తెలిసికొన కుండుటయును ఖరయానమున్ - గాడిద నెక్కి తిరుగుటయును, (ఇవి) కొఱగావు = ప్రయోజనమైనవి కావు.

తా. బిడ్డా! దుర్మార్గునియొక్క సేవయు, బాలకులతో స్నేహము ను, స్త్రీలతో వాదమును, కారణములేక నవ్వుటయును, సంస్కృతభాషను తెలిసికొన కుండుటయును, గాడిదనెక్కి తిరుగుటయును ఇవి మనుజుని నీచపరచును,

క. స్ఫురతర కవితారచనా
భరమెంతయుఁ గవియెఱుంగుఁ ♦ బరులెఱుగుదురే?
యెరుగుఁ గనిపెంచు సతి, పా
ల్పెరుగునె గొడ్రాలు ప్రసవ ♦ వేదన వత్సా. 71

టీ. వత్సా! స్ఫురతర = ఎక్కువగా స్ఫురించు, కవితారచనా భరము = కవిత్వపు టల్లికయొక్క కష్టము, ఎంతయుఁ = అంతయు. కవి యెఱుంగున్ = పండితుడే యెఱుగును, (కవియేయెరుగును) పరులు = ఇతరులు, ఎరుగుదురే = ఎరుగరు, ప్రసవవేదనన్ = ప్రసవించునప్పుడు గలబాధ, కనిపెంచు సతి = బిడ్డలగను స్త్రీ, ఎరుగున్ = ఎరుగునుగాని, గొడ్రాలు = బిడ్డలు గననట్టి స్త్రీ, పాల్పు = ఆగాడ, ఎరుగునె = ఎరుగదు.

తా. బిడ్డా! కవిత్వముయొక్క కష్టము కవీశ్వరునకే తెలియును గాని, యితరులకు దెలియనట్లుగా, ప్రసవవేదనయొక్క కష్టము పిల్లలగన్న స్త్రీకి తెలియునుగాని, బిడ్డలగనని స్త్రీకి తెలియదు.

క. అమృతంబునకై మును సం
ద్రమును మథింప మురహరికి ♦ లచ్చియును విషం
బు మహేశ్వరునకుఁ బరి ల
భ్యములయ్యె నదృష్టమూల ♦ మట్టిది వత్సా. 72

టీ. వత్సా! మును = పూర్వకాలమందు, అమృతంబునకై = అమృతముకొఱకు, సంద్రమును = సముద్రమును, మథింపఁగ = తరువగా, ముర

హరికిన్ = విష్ణుమూర్తికి, లచ్చియున్ = లక్ష్మీదేవియున్నూ, మహేశ్వరునకున్ = శంకరునకు, విషంబు = విషమున్నూ, పరిలభ్యములయ్యెన్ = పొందబడినవయ్యెను, అదృష్టమూలము = అదృష్టవశము, అట్టిది = అటువంటిదేసుమా.

తా. బిడ్డా ! పూర్వము అమృతము కొఱకు పాలసముద్రమును మథించినప్పుడు విష్ణువునకు లక్ష్మియు, శివునకు విషమును దొఱకెను. కాబట్టి దేనికిని అదృష్టమే కారణము.

క. ధరణి నజా యుద్ధంబున
నరయ సతీపతుల కలహ • మందు ప్రభాత
స్ఫురితాబ్ద ధ్వనుల మును
లరిపెడు శ్రాద్ధములఁ గ్రియలు•స్వల్పము వత్సా. 73

టీ. వత్సా ! ధరణిన్ = భూమియందు, అజాయుద్ధంబునన్ = మేకపోతుల పోట్లాటయందును, అరయన్ = విచారించగా, సతీపతుల = భార్యాభర్తలయొక్క, కలహమందున్ = పోట్లాటయందును, ప్రభాత = ప్రాతఃకాలమందు, స్ఫురిత = పుట్టిన, అబ్దధ్వనులన్ = మేఘముల ఆడంబరమందును, మునుల్ = ఋషులు, జరిపెడు = చేయునట్టి, శ్రాద్ధములన్ = శ్రాద్ధములయందును, క్రియలు, స్వల్పము = ఆరంభమందు అధికముగను చివరకు స్వల్పముగను కనబడును.

తా. బిడ్డా ! మేకపోతుల పోట్లాటయందును, భార్యాభర్తల కలహమందును, ప్రాతఃకాలపు మేఘముల ఆడంబరమందును, మునులు జరిపెడి శ్రాద్ధములయందును, మొదట అధికముగను, చివరకుస్వల్పముగను కనబడును.

క. తరణిజువలెఁ గోపము, వై
తరణి యట్టులాశ, కల్ప ♦ తరువటు విద్యా
తరళత, నందనవనమటు
ధరనానందంబుఁ బరగు ♦ తథ్యము వత్సా.   74

టీ. వత్సా ! కోపము = కోపము, తరణిజువలెన్ = సూర్యకుమారుడైన = యమధర్మరాజువలె బాధించునదియును, ఆశ = ఆశ, వైతరణియట్లు = వైతరణినదివలె దాటవీలులేనిదియు, విద్యాతరళత = విద్యగొప్ప, అధిక్యత, కల్పతరువటు=కల్పవృక్షమువలె కోరికల నిచ్చునదియు, ధరన్ = భూమియందు, ఆనందంబు = సంతోషము, నందనవనమటు = ఇంద్రుని పూలతోటవలె సుఖము నిచ్చునదియు, (అయి) తథ్యము = యథార్థముగా, పరగున్ = ఒప్పును,

తా. బిడ్డా ! కోపము యమధర్మరాజువలె బాధించునదియు, ఆశ వైతరణీనదివలె దాటవీలులేనిదియు, విద్య కల్పతరువువలె కోరికలనిచ్చునదియు, సంతోషము నందనవనమువలె సుఖము నిచ్చునదియు అయిఒప్పును.

క. సారంబులేని యీ సం
సారంబున సారమొండు ♦ శ్వశురగృహంబే
గౌరీవరుఁడు హిమాద్రి, ర
మారమణుం డబ్ధినిదుర ♦ మరగిరి వత్సా.   75

టీ. వత్సా ! సారములేని యీ సంసారంబునన్ = సారములేని యీసంసారమువందు, సారమొండు = సారమైనవొక్కటి, శ్వశురగృహంబే = అత్తవారిల్లే, హిమాద్రిన్ = హిమవత్పర్వతముమీద, గౌరీవరుడు = శంకరుడును, అబ్ధిన్ = సముద్రములో, రమారమణుండున్ = లక్ష్మీభర్తయైన విష్ణుమూర్తియును, నిదురమరగిరి.

తా. బిడ్డా! సారములేని యీసంసారమునందు లక్ష్మీవారిద్దఱు కూడ యే సారమయినది. కావుననే యీశ్వరుడు హిమాలయపర్వతములు మీదను, విష్ణుమూర్తి సముద్రమందును, నిద్రించిరి.

క. చితకన్నఁ జింతయెక్కుడు
వెతఁగూర్చునదెట్లులన్న ♦ విగతప్రాణుల్
జితగాల్చును, చింతి సమ
న్వితజీవు దహించునెపుడు ♦ వినుమా వత్సా. 76

టీ. వత్సా! చితకన్నన్ — శవములను కాల్చుటకు పేర్చిన కట్టెల కన్నను, చింత = విచారము, ఎక్కుడు — గొప్పదియును, వెత — దుఃఖమును, కూర్చున్ = కలుగజేయును, అదెట్లులన్నన్ — అదెట్లనగా, చిత = చితి, విగతప్రాణుల్ = చచ్చినవారిని, కాల్చున్ — దహించును, చింత = మనోవిచారము, సమన్వితజీవున్ = ప్రాణముతోయున్న వానిని, ఎపుడున్=ఉన్నంతకాలము, దహించున్ = కాల్చును, వినుమా= ఆలకించుమా.

తా. బిడ్డా! చిత, చింత, యీరెండిటిలో చింతయేగొప్పది. ఏలనఁగ చిత చచ్చినదేహమును, చింత బ్రతికియున్న దేహమును కాల్చును.

క. ఉదయాస్తమయంబుల, మ
ధ్యదినంబున, జలమునందు ♦ నగపడునెసలన్
గదిసి వికర్తనుఁ గన వల
వదుగావున దీని మరువ ♦ వలదో వత్సా. 77

టీ. వత్సా! వికర్తనున్ = సూర్యుని, ఉదయాస్తమయంబులన్ = ఉదయించునపుడును, అస్తమించు నపుడును, మధ్యదినంబునన్ — మధ్యా

గ్నానమప్పుడును, జలమునందున్ = నీళ్ళయందును, అగపడునెడలన్ = కనుపించినప్పుడు, కదిసి - సమీపించి, కనన్ - చూచుట, ... దు ...సకూడదు, కావున - కాబట్టి, దీని - యీవైఖరులను, మనుజులకు - ... ...గూడదు.

తా. బిడ్డా! ఉదయించుచున్నట్టు సూర్యునిన్ని, అస్తమించుచున్నట్టి సూర్యునిన్ని, ఆకాశమధ్యమం దున్నట్టి సూర్యునిన్ని, నీటిలో కనబడేటి సూర్యునిన్ని. సూర్యుని జూడరాదు.

క. జలకంబులాడు నెడఁ, గ
జ్జలముందీర్చునెడఁ, దుమ్ము ♦ సమయంబునఁ, దాఁ
వలువ విడఁగి నీరాడు నె
డలఁ, గుడువఁగిఁ బత్నిఁ గాంచు ♦ టల్పేడు నతా. 78

టీ. పత్నా! జలకంబులాడునెడన్ = స్నానము చేయుచుండు ...ను, కజ్జలమున్ దీర్చునెడన్ = కాటుక పెట్టుకొనుచుండగానున్ను, దుమ్ము సమయంబునన్ = తుమ్ముచున్నప్పుడును, తాన్ = తాను, వలువ విడఁగన్ = దిగంబరయై యుండగానున్ను, నీరాడునెడలన్ = ... పడుచున్న, కుడువఁగన్ = భోజనము చేయునప్పుడును, పత్నిన్ - భార్యను, కాంచుటల్ = చూచుటలు, ...డు - ...డుప్రము.

తా. బిడ్డా! భార్య, స్నానము చయునప్పుడును, కాటుక పెట్టు కొనునప్పుడును, తుమ్మునప్పుడును, దిగంబరియై యున్నప్పుడును, ప్రసవించు చున్నప్పుడును, భోజనము చేయునప్పుడును, ఆమెను చూడరాదు.

క. పతితోఁ గలసి భుజింపక
మతియోగాసముసేయుఁ బతిఁ ♦ మాజని, పశ్నపు

తతిఁ గట్టుత్రాళ్ళఁ దాటకు
మతినెన్నండేని దీని ♦ మరువకు వత్సా. 79

టీ. వత్సా ! సతితోన్ = భార్యతో, కలసి = కూడి, భుజింపకు = భోజనము చేయవద్దు, జడిన్ = వర్షము కురియుచుండగా, అతియానము సేయబోకు = పరుగెత్తకు, పశుసంతతిన్ = పశువుల సమూహమును, కట్టుత్రాళ్ళన్ = కట్టెడు త్రాళ్ళను దాటకు = దాటకూడదు. దీనిన్ = ఈ సంగతిని, మతిన్ = మనస్సునందు, ఎన్నండేని = ఎప్పటికిని, మరువకు = మరచిపోవద్దు.

తా. బిడ్డా ! భార్యతోకలసి భోజనముచేయరాదు, వర్షమునందు పరుగెత్తరాదు పశువులను కట్టెడు త్రాళ్ళ దాటరాదు.

క. అనలంబు నోటనూదకు
మనలంబునఁ గాచుకొనకు ♦ మంఘ్రుల, పలుకం
జనదు చెఱగుమాసిన జ
వ్వనితో, గనకావులించు ♦ వనితన్ వత్సా. 80

టీ. వత్సా ! అనలంబున్ = నిప్పును, నోటన్ = నోటితో, ఊదకుము = ఊదవలదు, అనలంబునన్ = నిప్పునందు, అంఘ్రులన్ = పాదములను, కాచుకొనకు = కాచకూడదు, చెఱగుమాసిన = అంటువడియున్న, జవ్వనితోన్ = స్త్రీతో, పలుకంజనదు = మాట్లాడగూడదు, ఆవులించు = ఆవులించెడు, వనితన్ = స్త్రీని, కనకు = చూడకుము.

తా. బిడ్డా ! నోటితో నిప్పు ఊదకు, నిప్పుమీద పాదములు కాచకు, బహిష్టయిన స్త్రీతో మాట్లాడకు, ఆవులించెడుస్త్రీని చూడకుము.

క. ధరియింపఁబోకు మన్నులు
ధరియించిన విరులు జన్ని ♦ దములు నగలు నం

బరములును బాదరక్షలు
ధరణిం గమండలము లివియ ♦ దలంపు... వత్సా. 81

టీ. వత్సా ! అన్యులు = ఇతరులు, ధరియించిన = తాల్చిన, విరులు = పుష్పములను, నగల్ = వస్తువులను, అంబరములును = బట్టలును, పాదరక్షలు = చెప్పులను, కమండలము = కమండలమును (సన్యాసులు జలముంచు పాత్ర,) ధరణిన్ = భూమియందు, ధరియింపబోకు = ధరించవద్దు.

తా. బిడ్డా ! ఇతరులు ధరించిన పువ్వులను, యజ్ఞోపవీతమును, వస్తువులను, బట్టలను, చెప్పులను, కమండలమును, నీవుధరింపరాదు.

క. మనుంజే నలుపుట, కొనపం
టను గోళ్ళనుగొఱుకుటయు, తృ ♦ ణంబులఁ గురులన్
బనివడి పెఱుకుటలును నా
శనముం గల్పించునిద్ది ♦ సత్యము వత్సా. 82

టీ. వత్సా ! మన్నున్ = మంటిని, చేన్ = చేతిలో, నలుపుట = నలుపుటయును, కొనపంటను = కొనపళ్ళతో, గోళ్ళను గొఱుకుటయున్ = గోళ్ళు కొఱుకుకొనుటయు, తృణంబులన్ = గడ్డిపరకలను, కురులన్ = వెంట్రుకలను, పనిగడి = పనిబూని, పెఱుకుటలును = తెంపుటయును, ఇద్ది = యీపైచెప్పిన చేతలు, నాశనమున్ = చేటును, కల్పించున్ = కలుగజేయును, సత్యము = నిజము.

తా. బిడ్డా ! మన్ను చేతితో నలుపుటవల్లను, కొనపళ్ళతో గోళ్ళు కొఱుకు కొనుటవల్లను, గడ్డిపరకలు, వెంట్రుకలు తెంపుటవల్లను, నాశనము సంభవించును.

క. ఊరికిఁనే నింటికిఁ జను
ద్వారంబులు మూసియున్న ♦ తఱి నయ్యెడకున్
వేఱుతెరవునం జొరక వ
నీరుహములక్రింద నిశల ♦ నిలువకు వత్సా. 83

టీ. వత్సా! ఊరికిఁనేన్ = పొరుగూరికిగాని, ఇంటికిన్ = స్వంత యింటికిగాని, చను = పోవు, ద్వారంబులు = మార్గములు, మూసియున్న తఱిన్ = మూసియున్న సమయములో, అయ్యెడకున్ = ఆయాచోట్లకు, వేఱుతెరవునం = మాఱుమార్గమున, జొరకు = ప్రవేశింపవద్దు, అవనీరుహంములక్రిందన్ = చెట్లక్రింద, నిశలన్ = రాత్రులయందు, నిలువకు = కూర్చుండకు.

తా. బిడ్డా! ఊరికిగాని, ఇంటికిగాని, పోవుమార్గములను బంధించి నప్పుడు మారుత్రోవలగుండా వెళ్ళుటకు ప్రయత్నించవద్దు. రాత్రులయందు చెట్లక్రింద కూర్చుండరాదు.

క. స్నానముసేయకు మెన్నఁడుఁ
బోనిమడువులందుఁ నిశల ♦ భుజియించునటన్
మానుగ రోగగ్రస్తుఁడ
వైనపుడు, దిగంబరుండ ♦ వయ్యును వత్సా. 84

టీ. వత్సా! ఎన్నడుపోని మడువులందున్ = ఎన్నడును దిగనటు వంటి మడుగులయందును, నిశలన్ = అర్ధరాత్రులయందును, భుజియించునటన్ = భోజనముచేసిన తర్వాతను, మానుగన్ = ఒప్పునట్లుగా, రోగగ్రస్తుడవైనపుడు = జబ్బుగానున్నపుడును, దిగంబరుండవయ్యును = బట్టలేనపుడును, స్నానముసేయకుము = స్నానము చేయకూడదు.

తా. ఓ గ్డా ! ఎప్పుడు ఎరుగని మడుగులలోను, అర్ధరాత్రియందును, భోజనము చేసినతర్వాతయును, జబ్బుగానున్నపుడును, బట్టలు లేకుండా యున్నపుడును, స్నానము చేయకూడదు.

క. అరి, నరిమిత్రుని ధర్మము
నెరపని పూరుషుని, జోరు ♦ నెఱి బరవనితన్
ధర నెన్నఁడు సేవింపకు
మురువడినందునఁ బ్రమాద మొందెదు వత్సా. 85

టీ. వత్సా ! అరిన్ = శత్రువును, అరిమిత్రుని = శత్రువుయొక్క స్నేహితుని, ధర్మము నెరపని పూరుషుని = ధర్మము చేయనివానిని, చోరునిన్ = దొంగవానిని, నెఱిన్ = క్రమముగా, పరవనితన్ = ఇతరస్త్రీని, ధరన్ = భూమియందు, ఎన్నడున్ = ఎప్పుడును, సేవింపకుము = సేవింపరాదు, ఉరువడిన్ = ఎక్కువగా, అందున = అందువలన, ప్రమాదము = ఆపద, ఒందగు = పొందెదవు.

తా. బిడ్డా ! శత్రువును, శత్రువుయొక్క స్నేహితుని, ధర్మము చేయని వానిని, దొంగవానిని, ఇతరస్త్రీని, ఎప్పుడు సేవించరాదు.

క. కాయము దుర్బలమగు నరుఁ
బాయక కాకోదరమును ♦ బాపని, ధరణీ
నాయకు నవమానించుట
శ్రేయస్కాములకు నెపుడుఁ ♦ జెల్లవు వత్సా. 86

టీ. వత్సా ! కాయము = శరీరము, దుర్బలమగు = క్షీణించిన, నరున్ = మనుజుని, పాయక = విడువక, కాకోదరమును = పామును, బాపని = బ్రాహ్మణుని, ధరణీనాయకున్ = రాజును, అవమానించుట = తిరస్కరించుట, ఎపుడున్ = ఎల్లపుడును, శ్రేయస్కాములకున్ = వృద్ధికిరాదలచిన వారికి, చెల్లవు = పనికిరావు.

తా. బిడ్డా! చిక్కినవానిని, పామును, బ్రాహ్మణుని, రాజును ఎప్పుడును అవమానించరాదు,

క. నచ్చినవిద్దెల నేర్వఁగ
వచ్చును గడజాతివాని ♦ వలనేని గొనన్
వచ్చును వనితారత్నము
నిచ్చిన దుష్కులమునుండి ♦ యేనియు వత్సా. 87

టీ. వత్సా! కడజాతివాని వలనేనిన్ = తక్కువజాతివాని వద్దనుండి గాని యైనను, నచ్చినవిద్దెలన్ = మంచివిద్యలను, నేర్వఁగవచ్చును = నేర్చుకొనఁ వచ్చును, దుష్కులమునుండి యేనియు = నీచకులమునుండి గాని యైనను, వనితారత్నమున్ = స్త్రీరత్నమును, ఇచ్చినన్ = ఇవ్వగా, కొనవచ్చును.

తా. బిడ్డా! మంచివిద్యను తక్కువజాతివాని వద్దనుండి గాని యైనను గ్రహింపవచ్చును. స్త్రీరత్నమును దుష్కులమునుండి గాని యైనను గ్రహింప వచ్చును.

క. నడవడి రిపుకడనేనియు
బుడుతలకడనేనిమంచి ♦ పొందఁగనగు, పు
త్తడి నపరిశుద్ధ వస్తువు
కడ నమృతము విషమునుండి ♦ గనఁదగు వత్సా. 88

టీ. వత్సా! నడవడి = మంచినడత, రిపుకడనేనియు = శత్రువు వద్ద నుండియైనను, మంచిమాట, బుడుతల కడనేనిన్ = బాలకుల ద్వార నుండి యైనను, పొందనగున్ = గ్రహింపవచ్చును, అపరిశుద్ధవస్తువుకడన్ = అపవిత్రమైన వస్తువునుండి, పుత్తడి = బంగారమును, విషమునుండి = విషమునుండి, అమృతమున్ = అమృతమును, కనదగున్ = పొందవచ్చును.

తా. బిడ్డా! మంచినడత శత్రువునుండి యైనను, మంచిమాట బాల కులనుండియైనను, బంగారము అపవిత్ర వస్తువునుండియైనను, అమృతము విషమునుండి యైనను, గ్రహింపవచ్చును.

క. బాపలలో జ్ఞానియు, పృథి
వీపతులన్ బలవసియును ♦ బేరుల ధనియున్
రూపింపఁ బాదజుల నెం
తేపెద్ద వయోధికుండు ♦ తిరమిది వత్సా. 89

టీ. వత్సా! బాపలలోన్ = బ్రాహ్మణులలో, జ్ఞానియు = జ్ఞాన ముగలవాడును, పృథివీపతులన్ = రాజులయందు, బలవసియును = బలము గలవాడును, బేరులన్ = కోమట్లయందు, ధనియున్ = ధనముగలవాడును, రూపింపన్ = నిరోపింపగా, పాదజులన్ = శూద్రులయందు, ఎంతే పెద్ద = అందరిలోనికి పెద్ద, వయోధికుండు = వయస్సు మీరినవాడును, తిరమిది = ఇదిస్థిరము.

తా. బిడ్డా! బ్రాహ్మణులలో జ్ఞానము గలవాడును, రాజులలో బలవంతుండును, కోమట్లలో ధనముగలవాడును, శూద్రులలో వయస్సు మీరినవాడును, పెద్దఅనబడును.

క. కులుఁడున్, గౌరవనీయుఁడు
బలవసియును, బండితుండు ♦ వక్తయు, గుణుఁడున్
లలిఁగాసులు గలవాడే
కలిధర్మము వలుకఁ దరము ♦ గాదో వత్సా. 90

టీ. వత్సా! కాసులుగలవాడే = డబ్బుగలవాడే, కులుడున్ మంచి కులమువాడనియు, గౌరవనీయుడు = మర్యాదస్తుడనియు, బలవసియును = మిగుల బలవంతుడనియును, పండితుఁడును = గొప్ప విద్వాంసు డనియును, వక్తయు = మంచి మాటకారియనియును, గుణుడున్ = గుణ

పంతుడనియును (చెప్పబడుచున్నాడు) కలిధర్మము = కలియుగధర్మము, పలుకదరముగాదు = చెప్పుటకు వీలుకాదు.

తా. బిడ్డా ! ధనవంతుడే, మంచి కులమువాడు, సుందరుడు, మిగుల బలవంతుడు, గొప్ప విద్వాంసుడు, మంచి మాటకారియు, గుణ పంతుడు అయి ఒప్పుచున్నాడు.

క. ఖలుఁడెంతటి విద్యా సం
కలితుండగుఁ గాక వాని ♦ కడ జేరకుమా
తలమానికంబు గలదని
చిలువం జేర్తురె కో ? భీతిఁ ♦ జెందక పత్సా. 91

టీ. పత్సా ! ఖలుడు = దుర్మార్గుడు, ఎంతటి విద్యాసంకలితుం డగుగాక = ఎంత పండితుడైనప్పటికిని, వానికడ = వానిదగ్గఱ, చేర కుమా = సమీపించవద్దు, తలమానికంబు గలదని = శిరస్సున మాణిక్యము న్నదని, చిలువన్ = పామును, భీతిజెందక = భయములేకుండా, చేర్తు రెకో = చేర్చుకొనము.

తా. బిడ్డా ! శిరస్సునందు మాణిక్యమున్నను, పామును సమీపించి ఎట్లు నేగలేమో ఆవిధముగానే యెంత విద్వాంసుడైనను, దుర్మార్గుని స్నేహము చేయరాదు.

క. వెలయించుఁ దమ్ములన్ రవి
వెలయించును కైరవముల ♦ విధుఁ డంబుదముల్
నెలయించు జీవుల, మహా
త్ములతఁ బరహితములు, నైజ ♦ ముల్గుమి వత్సా 92

టీ. వత్సా ! రవి = సూర్యుడు, తమ్ముల౯ = తామరపువ్వులను, వెలయించు౯ = వికసింపజేయును, విధుడు = చంద్రుడు, కైరవముల౯ = కలువపువ్వులను, వెలయించు౯ = వికసింపజేయును, అంబుదముల్ = మేఘములు, జీవుల౯ = ప్రాణులను, వెలయింతురు౯ = ప్రకాశింపజేయును, మహాత్ములకు౯ = గొప్పవారికి, పరహితములు = పరులమేలుగోరుట, సహజముల్ జుమీ = స్వభావసిద్ధములసుమా.

తా. బిడ్డా సూర్యుడు తామరపువ్వులను, చంద్రుడు కలువపువ్వులను, మేఘములు ప్రాణులను వికసింపజేయును. కాబట్టి మంచివారెప్పుడును తమంతటతామే ఇతరులకు మేలుచేయుటకు సిద్ధముగా నుందురు.

క. జగము ల్వెలయింపంగల
యగణిత తేజోభిధాము ♦ లగు చంద్రార్కుల్
మొగి రాహు కేతువులచే
నగడొందిరి విధి బలీయ ♦ మగుఁ గద వత్సా. 93

టీ. వత్సా ! జగముల్ = ప్రపంచములను, వెలయింపగల = ప్రకాశింపజేయునట్టి, అగణిత = పొగడ శక్యముగాని, తేజోభిధాములు = తేజస్సునకు స్థానభూతులైనట్టి, చంద్రార్కుల్ = చంద్రసూర్యులు, రాహుకేతువులచేన్ = రాహుకేతువులను, గ్రహములచేత, అగడు = బాధను. ఒందిరి = పొందిరి, విధి = దైవము యొక్క ఏర్పాటు, బలీయము = బలవత్తరము, అగుఁగదా = అగునుగదా.

తా. బిడ్డా ! ప్రపంచములను ప్రకాశింపజేయునట్టి సూర్యచంద్రులే రాహుకేతువులచే పట్టుబడుచున్నారు. దైవలిఖితము అనుభవింపకతీరదు.

క. నగుమొగము, మధురవాక్యము
విగత పరధ్యాస, విపుల ♦ వీక్షణమధికం

బగునే స్తము సంతసమున్
జగమున ననురాగ లక్ష ♦ ణంబులు వత్సా. 49

టీ. వత్సా ! జగమునన్ - ప్రపంచమునందు, నగుమొగము = నవ్వుమోము, మధురవాక్యము = తీయనిపలుకు, విగత = విడిచిపెట్టబడిన, పరధ్యాస = యితరధోరణి, విమలవీక్షణము = చల్లనిచూపు, అధికింబగు = యెక్కువైన, స్నేహము = స్నేహము, సంతసమున్ = సంతోషము, (ఇవి), అనురాగ = ప్రేమకు, లక్షణంబులు = చిహ్నములు.

తా. బిడ్డా ! నవ్వుముఖము, తీయనిపలుకు, ఇతరకోరిక లేకుండుట, చల్లనిచూపు, అధికమైన స్నేహము, సంతోషము, ఇవిఅనురాగ లక్షణములు.

క. మఱపు, నసంతుష్టియు, వే
మఱు వదుపను లెత్తిపొడుపు ♦ మాటలు, మాటల్
మఱపించి వేఱు ధోరణిఁ
బఱపుటలు విరక్తిఁ దెలియఁ ♦ బరచున్ వత్సా. 95

టీ. వత్సా ! మఱపు - చెప్పినదానిని మరచుట, అసంతుష్టియున్ - తృప్తిలేకుండుట, వేమరు = తరుచు, చెడుపనులు = చెడ్డపనులే, ఎత్తిపొడుపు మాటలు = ఎత్తిపొడుచుట, మాటల్ మరపించి వేఱుధోరణి బరపుటలు = మాటలాడుచునే మఱొక ధోరణిలోనికి దింపుట, విరక్తి - అనురాగము లేకపోవుటను, తెలియపరచున్ - తేటపరచును.

తా. బిడ్డా ! చెప్పినదానిని మరచుట, తృప్తిలేకుండుట, తరుచు చెడుపనులే యెత్తిపొడుచుట మాటలాడుచునే వేఱుధోరణిలోనికి దింపుట ఇవి విరక్తని తెలియజేయును.

క. తొలిపెదువులు, గోవులు, బా
పలును, బతివ్రతలు, సత్య ♦ వాదుల లుబ్ధుల్

విలసిత ధార్మికులుండుటఁ
గలినిలచెన్ లేమి నబ్ధిఁ ♦ గలియదె వత్సా. 96

టీ. వత్సా! తొలిపదువులు = వేదములు, గోవులు = ఆవులు, బ్రాహ్మ
లును = బ్రాహ్మణులును, పతివ్రతలున్ = పొంది నడవడిగల స్త్రీలును, సత్యవాదులు = నిజమాడువారు, అలుబ్ధులున్ = లోభము లేనివారు, విలసిత = ప్రకాశమానమైన, ధార్మికులు = దానము చేయువారు, ఉండుటన్ = ఉండుటచేత, కలి = కలియుగము (భూమి), నిలచెన్ = ఆగెను. లేమి = యిట్టి చెప్పినవారు లేనియెడల, అబ్ధిన్ = సముద్రములో, కలియదె = క్రుంగిపోవును.

తా. బిడ్డా! వేదములు, గోవులు, బ్రాహ్మణులు, పతివ్రతలు, సత్యవాదులు, లోభములేనివారు, దానము చేయువారు, యీ భూమియందుండుటచేతనే భూమి ఆగినది. లేనియెడల సముద్రములో క్రుంగిపోవును.

క. దానము భోగము నాశము
నానియతులు గలవు ధనము ♦ నరసి నరసినన్
దా నొరులకీయ కనుభవ
మూనక దాచుటను నాశ ♦ మందును వత్సా. 97

టీ. వత్సా! ధనమునకున్ = ద్రవ్యమునకు, దానము = సత్పాత్రమున నియుట, భోగము = అనుభవము, నాశము = చేటు. నాన్ = అను, నియతులు = మార్గములు, కలవు = కలవు, అరసినన్ = విచారించి చూచిన, తాన్ = తాను, ఒరులకున్ = ఇతరులకు, ఈయక = ఇవ్వక, అనుభవమూనక = అనుభవింపక, దాచుటను = దాచుటచేత, నాశమందును = నశించిపోవును.

తా. బిడ్డా ! ధనమునకు, దానము, భోగము, నాశము, అను మూడు గతులుం గలవు. కావున ఒకరికి బెట్టక, తానుతినక కూడబెట్టిన ధనము నశించును.

క. సుజనులనేస్తము గౌరవ
విజయంబు లొసగు మఱి వి ♦ వేకముఁ గూర్చున్
వృజనంబు లణఁచును స
క్క్రజముగ నిడు ముక్తికాంత ♦ కౌఁగిలి వత్సా. 98

టీ. వత్సా ! సుజనులనేస్తము = సత్పురుషుల సహవాసము, గౌరవము = మర్యాదను, విజయంబును = జయమును, ఒసగున్ = యిచ్చును, మఱి = ఇంకను, వివేకము = జ్ఞానమును, కూర్చున్ = సమకూర్చును, వృజనంబులు = పాపములను, అణంచున్ = పోగొట్టును, అక్క్రజముగన్ = ఆశ్చర్యముగా, ముక్తికాంత కౌఁగిలి = మోక్షమును, ఇడున్ = ఇచ్చును.

తా. బిడ్డా ! సత్పురుషుల సహవాసము, గౌరవమును, విజయమును, జ్ఞానమును, కలుగజేయును. పాపములను తొలగించును. మరిన్ని మోక్షమును ఇచ్చును.

క. పేదకు దానంబిడుటయు
మోదంబున నూన్యలింగ ♦ మున్ గొల్చుటయున్
బోఁ్రిది సనాథపేర్మిను
బూదెయొనర్చుటయు పున్ని ♦ ములగున్ వత్సా. 99

టీ. వత్సా ! పేదకున్ = బీదవానికి (దరిద్రునకు), దానంబు = ధర్మము, ఇడుటయున్ = ఇచ్చుటయు, మోదంబునన్ = సంతోషముతో, నూన్యలింగమున్ = ఎన్నడును పూజలేనిలింగమును, కొల్చుటయున్ .

పూజించుటయును, ప్రోదిన్ = ప్రీతిపూర్వకముతో, అనాథప్రేతను = దిక్కు-లేని శవమును, బూదెయొనర్చుటయున్ = కాల్చుటయును, పుణ్యములకు [illegible] పుణ్యములను, అగున్ = కలిగించును.

తా. బిడ్డా! దరిద్రునకు, ! ఇచ్చుటచేతను, సంతోషముతో, సూర్యలింగమును పూజించుటచేతను శవముతో దిక్కు-లేని శవమును కాల్చుటచేతను మంచిపుణ్యము లభించును.

క. హరినో హరునో వేడుము
పురినో వనినో వసింపు; ♦ భూపునో యతినో
దరిఁజేర్పు మిత్రతకు, సుం
దరినో దరినో వరింపఁ దగునో వత్సా. 100

టీ. వత్సా! హరినో = విష్ణునో, హరునో = శంకరునో, వేడుము = సేవింపుము, పురినో = పట్టణమందో, వనినో = అడవియందో, వసింపు = నివసింపుము, భూపునో = రాజునో, యతినో = సన్యాసినో, మిత్రతకున్ = స్నేహమునకు, దరిఁజేర్పు = చేర్చుకొనుము, సుందరినో = స్త్రీనో, దరినో = కొండగుహనో, వరింపన్ = కోరుట, తగును = తగును.

తా. విష్ణునిగాని, శివునిగాని, సేవింపుము. అనగా కొన్నాళ్లు విష్ణుని, కొన్నాళ్లు శివుని సేవింపవలదు. అట్లు సేవించినచో మనోనిశ్చలత్వము చెడును. పట్టణమందో లేక అడవియందో నివసింపుము. రాజునో లేక సన్యాసినో ఆశ్రయింపుము. స్త్రీతో సాంగత్యముచేయుచూ గృహస్థాశ్రమమందైనా యుండుము లేక కొండగుహజేరి సన్యాసియై తపస్సుచేసికొనుము.

క. సామాన్యంబుగ లోకులు
నేమమె నీకంచుఁ బృచ్ఛ ♦ సేతురు భళిరే?
నేమంబెక్కడ? యాయువు
లీమహిఁ దినదినముఁ గడచు ♦ నెడనో వత్సా. 101

టీ. వత్సా! సామాన్యంబుగన్ = సాధారణముగా, లోకులు = ప్రజలు, నేమమే = క్షేమమా? నీకంచున్ = నీకని, పృచ్ఛసేతురు = అడుగుదురు, భళిరే = ఔరా, ఆయువులు = ఆయుర్దాయములు, [illegible]

ముకన్ = రోజురోజు, గడచునెడన్ = క్షీణించి పోవుచుండఁగా, క్షేమ్ము [illegible] = క్షేమము లేదు.

తా. బిడ్డా! సామాన్యముగా లోకులు మాకు క్షేమమా యని య డుగుదురు. రోజురోజుకు ఆయువు తరిగిపోవుచుండఁగా క్షేమమే లేదు.

క. హరితస గోత్రుఁడఁ [illegible]
సురుఁడఁ బరిమి వంశజుండ ♦ సుబ్రహ్మణ్యా
స్ఫురితాప స్తంభుడ, సుం
దర రామ తనూభవుండ ♦ ధరణిన్ వత్సా. 102

టీ. వత్సా! హరితసగోత్రుఁడన్ = హరితసగోత్రము గలవాఁడను, భూసురుఁడన్ = బ్రాహ్మణుఁడను, పరిమివంశజుండన్ = పరిమివంశ మందుఁబుట్టినవాఁడను, సుబ్రహ్మణ్యనామము గలవాఁడను, ఆపస్తంభుఁడన్ = ఆపస్తంభసూత్రమునకు చెందినవాఁడను, సుందరరామ తనూభవుండన్ = సుందరరామయ్యగారి కుమారుఁడను.

క. ఈ నీతిశతక మెవ్వఁడు
తా నియతిఁ బఠించునట్టి ♦ ధన్యాత్ముని ల
క్ష్మీనాథుఁ డెల్లెడల స
న్మానము నాయువు నొసంగి ♦ మనుచున్ వత్సా. 103

టీ. వత్సా! ఈనీతిశతకమున్, = ఈనీతిశతకమును, ఎవ్వఁడు = ఏమనుష్యుఁడు, తాన్ = తాను, నియతిన్ = నియమముగా, పఠించున్ = చదువునో, అట్టి = ఆచదువునట్టి, ధన్యాత్ముని = పుణ్యాత్ముని = లక్ష్మీనాథుఁడు = విష్ణు, ఎల్లెడన్ = అన్నిచోట్ల, సన్మానమున్ = గౌరవమును, ఆయువున్ = ఆయుష్యమును, ఒసంగి = యిచ్చి, మనుచున్ = కాపాడును.

తా. బిడ్డా! ఈ నీతిశతకమును నియమముగా చదువువారికి విష్ణు గౌరవమును, ఆయుష్యమును, ఇచ్చి రక్షించును.

శ్రీమదాంజనేయార్పణమస్తు.

సంపూర్ణము.